

# ANAKAPALLI DISTRICT POLICE

# NEWSPAPER CLIPPINGS DT.08.04.2023

## సాక్షి

## నిష్పక్షపాతంగా సింహాచలంనాయుడు మృతి కేసు విచారణ

- ఇప్పటికే 25 మంది సాక్షులను విచారించాం
- సాక్ష్యాధారాలు ఉంటే అందజేయాలి
- అనకాపల్లి ఇన్‌చార్జ్ డీఎస్పీ మహేశ్వరరావు



విలేకరుతో మాట్లాడుతున్న డీఎస్పీ మహేశ్వరరావు, సీఐ తాతారావు, ఎస్‌ఐ నాగేంద్ర

దేవరాపల్లి: మండల కేంద్రం దేవరాపల్లికి చెందిన ట్రాక్టర్ యజమాని జామి సింహాచలంనాయుడు మృతి కేసు విచారణ నిష్పక్షపాతంగా జరుగుతోందని అనకాపల్లి ఇన్‌చార్జి డీఎస్పీ ఎం.మహేశ్వరరావు స్పష్టం చేశారు. ఈ కేసుకు సంబంధించిన వివరాలను స్థానిక పోలీస్‌స్టేషన్‌లో సీఐ ఎస్.తాతారావు, ఎస్‌ఐ డి.నాగేంద్రతో కలిసి శుక్రవారం వెల్లడించారు.

ఈ ఏడాది మార్చి 19న గ్రామ సమీపంలోని చెట్టుకు ఉరివేసుకుని అనుమానాస్పద స్థితిలో సింహాచలంనాయుడు మృతి చెందిన సంగతి విధితమే. మృతుడి కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదుతో ఇప్పటి వరకు 25 మంది సాక్షులను విచారించామన్నారు. ఫోన్ కాల్ డేటా ఆధారంగా కూడా అన్ని కోణాల్లో సమగ్ర విచారణ జరుగుతోందని చెప్పారు. ప్రేమించిన అమ్మాయి తనకు దూరం అవుతుందనే మనస్తాపంతో ఉరి వేసుకొని మృతి చెందినట్టు తమకు లభించిన సాక్ష్యాధారాల మేరకు ప్రాథమికంగా నిర్ధారణకు వచ్చామని తెలిపారు. అయితే ఈ కేసు విచారణ ఇంకా కొనసాగుతోందన్నారు.

ఈ మృతిపై ఎటువంటి అనుమానాలున్నా తెలియజేయాలని, అందుకు సంబంధించిన సాక్ష్యాధారాలుంటే తమ పోలీస్‌స్టేషన్, సర్కిల్ ఆఫీస్‌లో సమర్పిస్తే ఆ కోణంలో కూడా బహిరంగంగా విచారణ చేపడతామని డీఎస్పీ మహేశ్వరరావు స్పష్టం చేశారు. పోలీసుల ఆత్మ స్థైర్యం దెబ్బతినేలా, అసభ్యకర పదజాలంతో ఈ విషయమై సోషల్ మీడియాలో పోస్టులు పెడితే అటువంటి వారిపై కేసులు నమోదు చేస్తామని డీఎస్పీ హెచ్చరించారు.

Date: 08/04/2023, Edition: Anakapalle(Anakapalle District), Page: 10
Source : https://epaper.sakshi.com/

ఈనాడు
epaper.eenadu.net

# నిందారోపణలు కాదు.. సాక్ష్యాధారాలుంటే ఇవ్వండి

దేవరాపల్లి, న్యూస్‌టుడే: గత నెల 19న దేవరాపల్లికి చెందిన జామి సింహాచలం నాయుడు అనుమానాస్పద స్థితిలో మృతి చెందిన కేసుకు సంబంధించి విచారణ కొనసాగుతోందని అనకాపల్లి ఇన్‌ఛార్జి డీఎస్పీ ఎం. మహేశ్వరరావు పేర్కొన్నారు. దేవరాపల్లి పోలీసుస్టేషన్‌లో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ కేసుకు సంబంధించి ఇప్పటివరకు 25 మంది సాక్షులను విచారించామన్నారు. పోలీసులపై కొందరు నిందారోపణలు చెయ్యడం సరికాదన్నారు. అవమానించే రీతిలో ఇటీవల సోషల్ మీడియాలో పోస్టులు పెట్టడాన్ని ఆయన తప్పుపట్టారు. తమ పరువు, ప్రతిష్ఠలకు భంగం కలిగిస్తే చట్టపరంగా చర్యలు తప్పవని హెచ్చరించారు. సింహాచలంనాయుడు మృతి కేసుకు సంబంధించి నిష్పాక్షికంగా విచారణ చేస్తున్నామన్నారు. ఈ కేసు విషయంలో చేసిన ఆరోపణలకు తగిన సాక్ష్యాధారాలు లేనప్పుడు ఎవరిపై కేసులు నమోదు చేస్తామని ప్రశ్నించారు. సాక్ష్యాధారాలు ఉంటే తనకు నేరుగా అందజేయాలని కోరారు. సమావేశంలో సీఐ ఎస్. తాతారావు, ఎస్సై డి. నాగేంద్ర పాల్గొన్నారు.



మాట్లాడుతున్న డీఎస్పీ మహేశ్వరరావు

Date : 08/04/2023
EditionName : ANDHRA PRADESH( ANAKAPALLI )
PageNo :

ABN
ఆంధ్రజ్యోతి

# సింహాచలంనాయుడు మృతిపై అన్ని కోణాల్లో దర్యాప్తు

» అనకాపల్లి ఇన్‌చార్జ్ డీఎస్పీ మళ్ల మహేష్




విలేకరులతో మాట్లాడుతున్న మహళ్ల మహేష్

**దేవరాపల్లి, ఏప్రిల్ 7** : అనుమానాస్పద స్థితిలో ఇటీవల మృతి చెందిన జామి సింహాచలంనాయుడుకు సంబంధించిన కేసును వివిధ కోణాల్లో దర్యాప్తు జరుపుతున్నామని అనకాపల్లి ఇన్‌చార్జ్ డీఎస్పీ మళ్ల మహేష్ తెలిపారు. శుక్రవారం సాయంత్రం ఇక్కడి పోలీస్ స్టేషన్‌లో ఆయన విలేకరులతో మాట్లాడారు. విచారణ పూర్తి కాలేదని, ఎటువంటి సాక్ష్యాలు ఉన్నా సమగ్రమైన విచారణ చేస్తామని వివరించారు. ఇప్పటి వరకు 25 మందిని వివిధ కోణాల్లో విచారించామన్నారు. పోస్టుమార్టం రిపోర్టులో ఉరి వేసుకొని ఉన్నట్టు వచ్చిందని, ఇంకా బలమైన ఆధారాల కోసం ల్యాబ్‌కు పంపామని తెలిపారు. ఆ వివరాలు రావాల్సి ఉందన్నారు. ఎవరి వద్దనైనా ఏమైనా సాక్ష్యాలు ఉంటే తమ దృష్టికి తేవాలని సూచించారు. అనవసరమైన పోస్టింగ్‌లు సోషల్ మీడియాలో పెట్టేవారిపై చర్యలు తప్పవన్నారు. ఈ సమావేశంలో సీఐ ఎస్.తాతారావు, ఎస్సై డి.నాగేంద్ర పాల్గొన్నారు.

Date: 08/04/2023, Edition: ANAKAPALLI(ANAKAPALLI DISTRICT), Page: 9
Source : https://epaper.andhrajyothy.com

ఈనాడు

epaper.eenadu.net

## ఎస్సీ, ఎస్టీ కేసుపై డీఎస్పీ విచారణ

నక్కపల్లి, న్యూస్‌టుడే: ఎంపీపీ రత్నం ఫిర్యాదుతో నమోదైన ఎస్సీ, ఎస్టీ కేసుపై నర్సీపట్నం డీఎస్పీ ప్రవీణ్‌కుమార్ శుక్రవారం విచారణ చేపట్టారు. ఎస్సీ కాలనీకి చేరుకున్న ఆయన వైకాపా నాయకులు గొడవపడిన వేదిక, జగ్జీవన్‌రామ్ విగ్రహ ప్రాంతాన్ని పరిశీలించారు. గొడవ ఎలా జరిగింది, వేదికపై ఎవరెవరు ఉన్నారని స్థానికులతో మాట్లాడి తెలుసుకునే ప్రయత్నం చేశారు. ఎస్సై శిరీషా వెంట ఉన్నారు.

Date : 08/04/2023
EditionName :
ANDHRA PRADESH
( ANAKAPALLI )

సాక్షి

## ఎంపీపీపై దాడిచేసిన ఘటనపై డీఎస్పీ విచారణ



ఘటన జరిగిన ప్రాంతాలను పరిశీలిస్తున్న డీఎస్పీ ప్రవీణ్‌కుమార్

నక్కపల్లి: బాబూ జగ్జీవన్‌రామ్ జయంతి సందర్భంగా ఈ నెల 5వ తేదీ బుధవారం నక్కపల్లి ఎంపీపీ ఏనుగుపల్లి రత్నంపై జరిగిన దాడి ఘటనకు సంబంధించి నర్సీపట్నం డీఎస్పీ ప్రవీణ్‌కుమార్ శుక్రవారం విచారణ నిర్వహించారు. స్థానిక ఎస్ఐ శిరీషతో కలసి ఆయన బాబూ జగ్జీవన్‌రామ్ విగ్రహం, సభావేదిక ఏర్పాటు చేసిన ప్రాంతాలను పరిశీలించారు. ఆ రోజు చోటు చేసుకున్న ఘటనలు, ఘర్షణకు దారితీసిన కారణాలను స్థానికులను అడిగి తెలుసుకున్నారు. దళిత మహిళ అయిన తనపై యలమంచిలి తాతబాబు, శీరం నర్సింహమూర్తి, కొర్ని రాజారమేష్‌లు దాడి చేసి గాయపరిచారంటూ ఎంపీపీ రత్నం పోలీసులకు ఫిర్యాదు చేసిన సంగతి తెలిసిందే. వారిపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసి ఎఫ్ఐఆర్ కాపీ ఇవ్వాలని ఆమెకోరారు. పోలీసులు ఎఫ్ఐఆర్ కాపీ ఇవ్వడంలో తాత్సారం చేయడంతో ఆమె ఉదయం 11 గంటలనుంచి రాత్రి 9 గంటల వరకు దళితులతోకలసి పోలీస్‌స్టేషన్‌ను ముట్టడించి, జాతీయరహదారిపై బైఠాయించారు. ఎట్టకేలకు రాత్రి 9 గంటలకు పోలీసులు ఎఫ్ఐఆర్ నమోదు చేసి కాపీ ఎంపీపీకి ఇచ్చారు. దీనిపై శుక్రవారం డీఎస్పీ విచారణ నిర్వహించారు.

ict), Page: 10

ABN ఆంధ్రజ్యోతి

## అట్రాసిటీ కేసుపై డీఎస్పీ దర్యాప్తు

నక్కపల్లి, ఏప్రిల్ 7: నక్కపల్లి ఎస్సీ కాలనీలో జగ్జీవన్‌రామ్ ఈ నెల ఐదో తేదీన జయంతి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న సమయంలో జరిగిన గొడవపై నర్సీపట్నం డీఎస్పీ ప్రవీణ్ కుమార్ గురువారం విచారణ జరిపారు. ఐదో తేదీన ఎమ్మెల్యే గొల్ల బాబూరావు, రాష్ట్ర కాపు కార్పొరేషన్ వీసం రామకృష్ణ వర్గీయుల మధ్య జరిగిన గొడవలో తనను అవమానపర్చి, దూషించారంటూ ఎమ్మెల్యే అనుచరులుగా వున్న ముగ్గురిపై ఎంపీపీ ఏనుగుపల్లి రత్నం పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు పోలీసులు ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ సహా పలు సెక్షన్ల కింద కేసు నమోదు చేశారు. అట్రాసిటీ కేసుకు సంబంధించి శుక్రవారం సాయంత్రం నర్సీపట్నం డీఎస్పీ ప్రవీణ్‌కుమార్ దర్యాప్తు చేసేందుకు నక్కపల్లి వచ్చారు. వైసీపీలోని రెండు వర్గాల వారు బాహాబాహీ తలపడ్డ ప్రాంతాన్ని పరిశీలించారు. ఈ వివాదమే కాకుండా ఇతర అంశాలకు సంబంధించి డీఎస్పీ ఆరా తీస్తున్నారు. పలువురు ప్రత్యక్ష సాక్షులను గుర్తించి, గోప్యంగా వారి నుంచి వివరాలు సేకరిస్తున్నారు.

Date: 08/04/2023, Edition: ANAKAPALLI(ANAKAPALLI DISTRICT), Page: 7
Source : https://epaper.andhrajyothy.com

ఆంధ్రప్రభ

# మైనర్లు వాహనాలు నడిపితే చర్యలు

## ● ఎస్ఐ దామోదరనాయుడు



మాడుగుల, ఏప్రియల్ 7 (ప్రభన్యూస్): మైనర్లు వాహనాలు నడుపుతూ పట్టుబడితే మొదటి తప్పుగా 1000 రూపాయలు జరిమానా, రెండవసారి పట్టుబడితే 10 వేలు రూపాయలు జరిమానా విధించడంతో పాటు ఐపిసి కేసులు నమోదు చేస్తామని ఎస్సై పి.దామోదరనాయుడు అన్నారు. ఇటీవల మాడుగుల పట్టణంలో మైనర్లు ద్విచక్ర వాహనాలు స్పీడ్‌గా డ్రైవ్ చేయడంతో రోడ్లపై వెళ్లే ప్రజలు భయాందోళన లకు గురవుతున్నారు. మైనర్లు నిర్లక్ష్య డ్రైవింగ్‌పై నిఘా పెట్టామని, వారి తల్లిదండ్రులను క ాడా పిలిపించి అవగాహన కల్పిస్తామన్నారు. రోడ్డు ప్రమాదాల నివారణకు తగు చర్యల్లో భాగంగా మైనర్లకు జరిమానాలు విధించడం, డ్రైవింగ్ చేస్తూ పట్టుబడిన వాహనాలను కూడా స్టేషన్‌కు తరలిస్తామన్నారు.

Date: 08/04/2023, Edition: Visakhapatnam, Page: 9
Source : https://epaper.prabhanews.com/

ABN ఆంధ్రజ్యోతి

# ఐపీఎల్ బెట్టింగ్‌ల జోరు!




## గ్రామీణ ప్రాంతంలో ఊపందుకున్న పందేలు

- యాప్‌ల ద్వారా ఆన్‌లైన్‌లోనే బెట్టింగులు
- గుర్తించలేకపోతున్న పోలీసులు
- యువకులు, చిరుద్యోగులకు వ్యసనంగా మారిన వైనం
- అప్పులు చేసి మరీ పందేలు..
- గెలిచేవారు 10 శాతం.. కోల్పోయేవారు 90 శాతం
- చోడవరంలో తాజాగా రూ.5 లక్షలు పోగొట్టుకున్న యువకుడు



చోడవరం, ఏప్రిల్ 7:

**ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్) క్రికెట్ సీజన్ ప్రారంభం కావడంతో గ్రామీణ ప్రాంతంలో ఆన్‌లైన్ బెట్టింగులు మొదలయ్యాయి. ప్రత్యేకించి యువకులు సంబంధిత యాప్‌లను డౌన్ లోడ్ చేసుకుని జోరుగా పందేలు కాస్తున్నారు. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించుకుని ఇంటి నుంచి కదలకుండానే బెట్టింగులు జరుపుతున్నారు.**

గత నెల 31వ తేదీన ప్రారంభమైన ఐపీఎల్ క్రికెట్ మ్యాచ్‌లు మే నెలాఖరు వరకు జరగనున్న విషయం తెలిసిందే. దీంతో బెట్టింగురాయుళ్ల కోలాహలం పెరిగింది. తొలి రోజు నుంచే ఆన్‌లైన్‌లో పందేలు కాస్తున్నట్టు తెలిసింది. వాస్తవానికి ఐపీఎల్ మ్యాచ్‌ల సందర్భంగా గ్రామీణ ప్రాంతంలో ఏడెనిమిదేళ్ల నుంచి బెట్టింగులు జరుగుతున్నాయి. అప్పట్లో బెట్టింగురాయుళ్లు పట్టణ ప్రాంతాల్లో ఉండే లాడ్జిలలో గదులను అద్దెకు తీసుకుని, ల్యాప్ టాప్‌లతో సెల్‌ఫోన్ల ద్వారా పందేలు కాసేవారు. ఈ సమాచారం పోలీసులకు దృష్టికి రావడంతో దాడులు నిర్వహించి బెట్టింగురాయుళ్లను అదుపులోకి తీసుకోవడం కూడా జరిగింది. స్థానిక పోలీసులకు సమాచారం లేకుండానే విశాఖ నగరం నుంచి ప్రత్యేక పోలీసు బృందాలు చోడవరం వచ్చి బెట్టింగురాయుళ్ల కోసం స్థానిక లాడ్జిలలో తనిఖీలు చేసిన సందర్భాలు కూడా ఉన్నాయి. ఇదిలావుండగా వారం క్రితం ఐపీఎల్ సీజన్-16 ప్రారంభం కావడంతో బెట్టింగురాయుళ్లు రంగంలోకి దిగారు. గతంలో మాదిరిగా లాడ్జిలలో బస చేసి పందేలు కాయాల్సిన పనిలేకుండా ఎక్కడి నుంచైనా బెట్టింగులు కాసేలా సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించుకుంటున్నారు. ఆండ్రాయిడ్ ఫోన్ చేతిలో వుంటే చాలు.. ప్లేస్టోర్ నుంచి సంబంధిత యాప్‌లను డౌన్ లోడ్ చేసుకుని పందేలు కాసే వెసులుబాటు కలిగింది. దీంతో ఎవరు, ఎక్కడ బెట్టింగులకు పాల్పడుతున్నారో గుర్తించలేని పరిస్థితి ఏర్పడిందని ఒక పోలీసు అధికారి పేర్కొన్నారు. కళాశాల విద్యార్థులు, యువకులు, ... మిగతా 8వ పేజీలో

ABN ఆంధ్రజ్యోతి

# ఐపీఎల్ బెట్టింగ్‌ల జోరు!

... 5వ పేజీ తరువాయి

చిరుద్యోగులు, వృత్తి కార్మికులు ఐపీఎల్ బెట్టింగుల్లో పాల్గొంటున్నట్టు సమాచారం.

## రూ.5 లక్షలు కోల్పోయిన ప్రైవేటు ఉద్యోగి?

చోడవరం పట్టణంలోని కొన్ని వీధుల్లో పలువురు యువకులు క్రికెట్ బెట్టింగులకు ఆకర్షితులై వేలాది రూపాయలు పోగొట్టుకున్నట్టు స్థానికంగా చెప్పుకుంటున్నారు. ఒక ప్రైవేటు కంపెనీలో పనిచేసే యువకుడొకరు ప్రస్తుత ఐపీఎల్ సీజన్ మొదలైన తరువాత బెట్టింగుల్లో రూ.5 లక్షలు కోల్పోయినట్టు ప్రచారం జరుగుతున్నది. ఇందులో సుమారు రూ.4 లక్షల వరకు అప్పులు చేసినట్టు సమాచారం. ఇతని తండ్రి ఇంటి నిర్మాణం కోసం దాచి ఉంచిన డబ్బులను కొడుకు చేసిన అప్పులు తీర్చడానికి వెచ్చించినట్టు చెబుతున్నారు.

## బెట్టింగుల కోసం ఆన్‌లైన్ రుణాలు

కొంతమంది యువకులు క్రికెట్ బెట్టింగుల కోసం ఆన్‌లైన్ యాప్‌ల ద్వారా అధిక వడ్డీకి రుణాలు తీసుకుంటున్నట్టు తెలిసింది. మరికొంత మంది స్థానికంగా నెలకు నూటికి రూ.10 చొప్పున వడ్డీకి అప్పులు తీసుకుంటున్నారు. చేతిలో డబ్బులు లేకపోతే ద్విచక్ర వాహనాలను, బంగారం ఉంగరాలను తాకట్టు పెట్టి మరీ బెట్టింగులకు పాల్పడుతున్నట్టు చెబుతున్నారు. అయితే క్రికెట్ బెట్టింగుల్లో డబ్బులు వచ్చిన వారు పది శాతం మంది వుంటే పోగొట్టుకున్న వారు 90 శాతం మంది వున్నారని అంటున్నారు.

Date: 08/04/2023, Edition: ANAKAPALLI(ANAKAPALLI DISTRICT), Page: 9
Source : https://epaper.andhrajyothy.com

ఈనాడు
epaper.eenadu.net

# అవే సమస్యలు.. మున్నూరు అర్జీలు

'స్పందన' దరఖాస్తుదారుల ఆవేదన



శంకరంలో అక్రమ తవ్వకాలు, నిర్మాణాలపై స్థానికుల ఫిర్యాదు (పాత చిత్రం)

ఈనాడు డిజిటల్, అనకాపల్లి

జిల్లా కలెక్టరేట్‌లో ప్రతివారం నిర్వహించే స్పందన కార్యక్రమానికి వందల సంఖ్యలో అర్జీలు వస్తున్నాయి. స్పందనలో కాగితం ఇస్తే సమస్య వెంటనే పరిష్కారం అవుతుందన్న ఆశతో దూరాభారమైనా జిల్లా కేంద్రానికి ప్రజలు వస్తున్నారు. వ్యక్తిగత, సామాజిక సమస్యలపై అధికారులకు ఫిర్యాదులు చేస్తున్నారు. అయితే వీటిలో కొన్నింటికే అధికారులు పరిష్కారం చూపగలుగుతున్నారు. మిగతా వాటికి 'ఇది ఆర్థిక పరమైన అంశం. ప్రభుత్వ పరిశీలనలో ఉంది. సోషల్ ఆడిట్ జరుగుతోంది. న్యాయపరంగా తేల్చుకోవాలి.' అంటూ సమాధానాలిస్తూ ఆయా ఫిర్యాదులను మూసేస్తున్నారు. స్పందన అర్జీల్లో 95 శాతం పరిష్కారం అవుతున్నట్లు గణాంకాలు చూపుతున్నా క్షేత్రస్థాయిలో వాటి పరిస్థితి భిన్నంగా ఉంటోంది. తమ సమస్యల పరిష్కారం కోసం పదేపదే కలెక్టరేట్ చుట్టూ తిరుగుతున్నవారు అనేకం ఉన్నారు.



మునగపాకలో కృష్ణరాజు కాలువ గుట్టు శ్రమదానంతో బాగుచేస్తున్న రైతులు (పాతచిత్రం)

- కలెక్టరేట్‌కు కూతవేటు దూరం శంకరంలో గ్రావెల్ అక్రమ తవ్వకాలు, నిర్మాణాలపై చర్యలు తీసుకోవాలని స్థానికులు పలుమార్లు స్పందనలో ఫిర్యాదు చేశారు. వాటిపై సంబంధిత అధికారుల నుంచి స్పందన కరవైంది. ఇప్పటికీ ఆ గ్రామం నుంచి ఫిర్యాదులు వస్తూనే ఉన్నాయి.

- అనకాపల్లి పట్టణం మీదుగా ప్రవహిస్తున్న ఎల్లయ్య కాలువలో పూడికతీత పనులు చేపట్టి కాలువ శుభ్రం చేయాలని గతంలో పలువురు స్పందనలో ఫిర్యాదు చేసినా ఆ కాలువ వైపు చూసిన దాఖలాలే లేవు.

- మునగపాకలోని పేటకట్టుమూల రైతులు ఏడాది క్రితం కృష్ణరాజు కాలువ గట్టును శ్రమదానంతో రహదారిగా మలచడానికి ప్రయత్నించారు. ఈ క్రమంలో ఆ గట్టుని ఆనుకుని ఉన్న ఆక్రమణలు తొలగించాలని తహసీల్దారు కార్యాలయం నుంచి కలెక్టరేట్‌లోని స్పందన వరకు ఫిర్యాదులు చేశారు. ఇప్పటి వరకు ఆ ఆక్రమణల వంక అధికారులెవరూ చూడలేదు..

## రెవెన్యూ నుంచే అధికం..

అనకాపల్లి జిల్లాగా ఏర్పడిన ఈ ఏడాదిలో 76 ప్రభుత్వశాఖలు, విభాగాలకు సంబంధించిన సమస్యలపై 17,098 మంది స్పందనలో అర్జీలు పెట్టారు. వీటిలో అత్యధికంగా రెవెన్యూ శాఖకు సంబంధించిన అర్జీలే 6,891 వరకు ఉన్నాయి. భూవివాదాలు, పట్టదారు పాసుపుస్తకాలు, మ్యుటేషన్లు, ఆక్రమణలు వంటి వాటిపైనే ఎక్కువ ఫిర్యాదులు వచ్చాయి. తర్వాత పంచాయతీరాజ్ శాఖ నుంచి 2,415 అర్జీలు వచ్చాయి. వీటిలో ఎక్కువగా చేసిన పనులకు బిల్లులు ఇవ్వలేదని, పంచాయతీ స్థలాల ఆక్రమణలు, పారిశుద్ధ్యం, సంపద కేంద్రాల నిర్వహణ, తాగునీటి పథకాల పనులపై ఎక్కువ ఫిర్యాదులందాయి. ఆ తర్వాత పోలీసు, ఈపీడీసీఎల్, గృహనిర్మాణ, భూముల సర్వే, రికార్డులు, పౌరసరఫరాల శాఖల నుంచి అర్జీలు ఎక్కువ సంఖ్యలో వచ్చాయి. వీటిని నిర్దేశిత గడువులోగా పరిష్కారం చూపాలి. పరిష్కరించకుంటే అందుకు కారణాలను పొందుపర్చాలి. గడువు మీరి సమస్యలు పరిష్కారం కాకుండా ఉంటే ఉన్నతాధికారులకు వివరణ ఇచ్చుకోవాల్సి ఉంటుంది. అందుకే చాలావరకు స్పందన అర్జీలను ఏదో సమాధానంతో మూసేస్తున్నారన్న ఆరోపణలూ ఉన్నాయి.



అధ్వానంగా ఎల్లయ్య కాలువ

## సంతృప్తిస్థాయి తక్కువే..

స్పందన ఫిర్యాదులను 95 శాతం పరిష్కరిస్తున్నట్లు అధికారులు చెబుతున్నారు. అయితే అందులో 45 నుంచి 55 శాతం మంది అర్జీదారులే వాటిపై సంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. మిగతావారి అర్జీలకు తూతూమంత్రపు పరిష్కారం చూపించి స్పందన పోర్టల్‌లో అపరిష్కృత సమస్యలు లేకుండా చేసుకుంటున్నారన్న విమర్శలు ఉన్నాయి. ప్రభుత్వ నిధులకు సంబంధించిన అర్జీలేవైనా వస్తే వాటిని తిప్పిపంపడమే తప్ప వాటికి పరిష్కారం చూపలేకపోతున్నారు. ముఖ్యంగా సాగునీటి కాలువలు, గ్రామీణ రహదారుల మరమ్మతులపై ఫిర్యాదులు వస్తే వాటిని బుట్టదాఖలు చేస్తున్నారు. పింఛన్లు, రేషన్ కార్డులు ఆగిపోతే ఎందుకు నిలిపేశారో కారణం మాత్రమే చెప్పగలుగుతున్నారు తప్ప వాటిని తిరిగి ఇప్పించేలా పరిష్కారం చూపలేకపోతున్నారు.

## సకాలంలో పరిష్కారం

స్పందనలో వచ్చే ఫిర్యాదులపై ఆయా శాఖల అధికారులు తక్షణమే స్పందిస్తున్నారు. చాలావరకు సకాలంలోనే వాటిని పరిష్కరిస్తున్నారు. ఎప్పటికప్పుడు వీటిపై సమీక్షలు చేస్తున్నాం. కొన్ని అర్జీలను మరలా తెరిచి ఫిర్యాదుదారులతో మాట్లాడి వారి సమస్య తీరిందా లేదా అని తెలుసుకుంటున్నాం. ఎక్కువగా వ్యక్తిగత, భూ తగాదాలు, కుటుంబాల ఆస్తిపాస్తులకు సంబంధించిన ఫిర్యాదులు వస్తున్నాయి. వాటిని ఏవిధంగా పరిష్కరించుకోవాలో అర్జీదారులకు వివరిస్తున్నాం.

– రవి, కలెక్టర్, అనకాపల్లి

Date : 08/04/2023 EditionName : A

ఈనాడు
epaper.eenadu.net

## ప్రజా వ్యతిరేక విధానాలపై 14 నుంచి ప్రచారం

కొత్తూరు (అనకాపల్లి): కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై ఈనెల 14 రోజు నుంచి 30 వరకు జిల్లావ్యాప్తంగా విస్తృత ప్రచారం నిర్వహించనున్నట్లు సీపీఐ, సీపీఎం నాయకులు ప్రకటించారు. అనకాపల్లిలో శుక్రవారం వామపక్షాల ఉమ్మడి సమావేశంలో సీపీఐ జిల్లా కార్యదర్శి వెంకటరమణ, సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు కోటేశ్వరరావు మాట్లాడారు. కేంద్రం ప్రభుత్వం విభజన చట్టంలోని అంశాలను అమలు చేయకపోవడంతో రాష్ట్రానికి, ముఖ్యంగా ఉత్తరాంధ్రకు తీరని అన్యాయం జరిగిందన్నారు. తాండవ, ఏటికొప్పాక, తుమ్మపాల చక్కెర కర్మాగారాలను ఆధునికీకరించి అందుబాటులోకి తేవాలని కోరారు. రాముునాయుడు, దొరబాబు, శ్రీరామ్, రాజు పాల్గొన్నారు.

Date : 08/04/2023 EditionName : ANDHRA PRADESH( ANAKAPALLI ) PageNo :

సాక్షి

# సోదరభావంతో మెలగాలి



మాట్లాడుతున్న ఎస్‌ఐ ఆలీ

**మునగపాక:** కులమతాలకు అతీతంగా ప్రతి ఒక్కరూ సోదరభావంతో మెలగాలని ఎస్‌ఐ మహమ్మద్ ఆలీ అన్నారు. స్థానిక ఆల్‌నూర్ మజీద్‌లో శుక్రవారం రాత్రి ఇఫ్తార్ విందు ఇచ్చారు. ఈ సందర్భంగా ఆలీ మాట్లాడుతూ ముస్లింలు రంజాన్ మాసంలో ఎంతో భక్తి భావాలతో ఈద్ నిర్వహిస్తారన్నారు. మజీద్ అధ్యక్షులు రసూల్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ముస్లింపెద్దలు మహబూల్,ఆడమ్,జెడ్పీటీసీ స్వామి సత్యనారాయణ,సర్పంచ్ దిమ్మల అప్పారావు,ఎంపీటీసీలు సూరిశెట్టి రాము,బోడకుర్తి గణేష్, పీఏసీఎస్ పర్సన్ ఇన్‌చార్జి మ్మోహనరావు,పెద్దలు బొడ్డేడ అప్పలనాయుడు,దాడి సాంబశివ, సలీం,నాగూర్ తదితరులు పాల్గొన్నారు.

Date: 08/04/2023, Edition: Anakapalle (Payakaraopeta), Page: 11
Source : https://epaper.sakshi.com/

ఈనాడు
epaper.eenadu.net

# ప్రాణాలతో.. 'పరిశ్రమల' చెలగాటం



**పరిశ్రమల్లో కార్మికుల ప్రాణాలకు రక్షణ కరవైంది. వరస ప్రమాదాలు చోటు చేసుకుంటున్నా భద్రతా చర్యల్లో నిర్లక్ష్యం పలు చోట్ల కనిపిస్తోంది.**

ఈనాడు-విశాఖపట్నం, అచ్యుతాపురం, పరవాడ-న్యూస్‌టుడే

ప్రమాదకర పరిశ్రమల్లో ఎప్పటికప్పుడు తనిఖీలు వేసి లోపాలు సవరించాల్సిన కాలుష్య నియంత్రణ, ఇన్‌స్పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్ అధికారులు పూర్తిస్థాయిలో పట్టించుకోవడం లేదనే విమర్శలు వస్తున్నాయి. ఫలితంగా భద్రతా ప్రమాణాలు అటకెక్కి, ప్రమాదకర ప్రదేశాల్లో కార్మికులు ప్రాణాలు పోగొట్టుకోవాల్సి వస్తోంది. విశాఖపట్నం పరిధిలోని పరవాడ జేఎన్ ఫార్మాసిటీలో 80 కంపెనీలున్నాయి. మరో పదకొండు పరిశ్రమలు కొత్తగా నిర్మాణ దశలో ఉన్నాయి. అనకాపల్లి జిల్లా పరిధిలోని సెజ్‌లో 193 పరిశ్రమలున్నాయి. రసాయనాలు, విషవాయువులు ఉత్పన్నమై కార్మికులు మృత్యువాత పడుతున్నారు.

కార్మికులు రక్షణ కవచాలు (పర్సనల్ ప్రొటెక్షన్ ఎక్విప్‌మెంట్ -పీపీఈ) ధరించి తగు జాగ్రత్తలు తీసుకుంటున్నారా? లేదా? స్టాండింగ్ ఆపరేటింగ్ ప్రొసీజర్స్ (ఎస్‌వోపీ) నిబంధనలు అనుసరిస్తున్నారా? అనేవి కీలకం. అయితే తనిఖీ అధికారులు కొందరు వీటి అమలుపై దృష్టి పెట్టడం లేదు.

## ఇదిగో.. ఇలా

- « ఇటీవల పరవాడ సెజ్‌లోని ఓ పరిశ్రమలో అస్వస్థతకు గురై కార్మికుడు ప్రాణాలు కోల్పోయారు.
- « ఈ ఏడాది జనవరి 31న జీఎంఎఫ్‌సీ ల్యాబ్‌లో బాయిలర్స్ పేలి ఒకరు మృత్యువాత పడ్డారు.
- « గతేడాది అచ్యుతాపురం సెజ్‌లో ఏషియన్ పెయింట్స్ పరిశ్రమలో భారీ అగ్నిప్రమాదం చోటు చేసుకుని ఒకరు చనిపోయారు.
- « గతేడాది సెయింట్ గోబైన్ పరిశ్రమలో గ్యాస్ లీకేజీతో ఓ ఇంజినీరు మృతి చెందారు.
- « అభిజిత్ ఫెర్రో ఎల్లాయిస్ పరిశ్రమలో ఒకరు మృతి చెందగా, ఆంజనేయ ఎల్లాయిస్ (మిడాస్ ఫెర్రోస్)లో విస్ఫోటనం జరిగి ఇద్దరు దుర్మరణం పాలయ్యారు. 8 మందికి గాయాలయ్యాయి.
- « బ్రాండిక్స్ సెవరల్ ఇండియా పరిధిలోని సీడ్స్ దుస్తుల పరిశ్రమలో గతేడాది జూన్, ఆగస్టులో రెండు సార్లు విషవాయువులు కమ్మేశాయి. 500 మందికి పైగా మహిళలు అస్వస్థతకు గురయ్యారు. బాధితులు ఒక్కొక్కరికి రూ.లక్ష పరిహారం ఇవ్వడంతో పాటు, పర్యావరణ పరిరక్షణ కింద కాలుష్య నియంత్రణ మండలికి రూ.10కోట్లు 3 నెలల్లో జమ చేయాలని ఈ ఏడాది జనవరిలో ఎన్జీటీ ఆదేశించింది.

## ఫార్మా కంపెనీలో కార్మికుడి మృతి

రాంబిల్లి, న్యూస్‌టుడే: సెజ్‌లోని వసుధ ఫార్మా కంపెనీలో శుక్రవారం జరిగిన ప్రమాదంలో తిరుమలరాజు వెంకటసుబ్బరాజు(32) అనే కార్మికుడు మృతి చెందాడు. ఎస్సై డి.దీనబంధు కథనం ప్రకారం.. అతడు కంపెనీలోని ఓ బ్లాక్ పైభాగంలో రేకులు బిగిస్తుండగా ప్రమాదవశాత్తు జారిపోయి కిందపడి మృతి చెందాడు. నక్కపల్లి మండలం నెల్లిపూడి గ్రామానికి చెందిన సుబ్బరాజు నెల క్రితం ఒప్పంద కార్మికుడిగా చేరాడు. అతడికి వివాహం జరిగి మూడు నెలలు అవుతోందని బంధువులు చెప్పారు. ఉపాధి కోసం వచ్చి ఇంతలోనే మృత్యువాత పడడంతో తోటి కార్మికులు, బంధువులు శోకసంద్రంలో మునిగారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై దీనబంధు చెప్పారు.

## కమిటీ సూచనలు గాలికి..

దాదాపు మూడేళ్ల క్రితం ఎల్జీ పాలిమర్స్‌లో స్టైరిన్ విషవాయువు లీకైన ఘటన విశాఖ పారిశ్రామిక చరిత్రలో అత్యంత తీవ్రమైంది. అధ్యయానికి రాష్ట్ర ప్రభుత్వం అప్పట్లో హైపవర్ కమిటీ వేసింది. ప్రమాదకరమైన పరిశ్రమల నిర్వహణ, భద్రతా ప్రమాణాలు, తనిఖీల తీరు, సమీక్షలు వంటి అంశాలపై ఓ నివేదిక విడుదల చేసింది. దానిని అమలు చేయాలని పరిశ్రమలకు, ఇన్‌స్పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్, కాలుష్య నియంత్రణ మండలి (పీసీబీ) అధికారులకు ఆదేశించింది. అయినా ఎవరూ పెద్దగా పట్టించుకోవడం లేదనే విమర్శలొస్తున్నాయి.

ఈనాడు
epaper.eenadu.net

# తిట్లు వినలేకపోతున్నా... ఈ ఒక్క రోడ్డు వేయించవా?

**• మంత్రిని వేడుకున్న ఎమ్మెల్యే కన్నబాబురాజు**

**అచ్యుతాపురం, న్యూస్‌టుడే:** 'రాజా... రాజా దయచేసి ఈ ఒక్క రోడ్డు వేయించరా? మిమ్మల్ని మరో సాయం అడగను'.. అంటూ రోడ్లు భవనాల శాఖ మంత్రి దాడిశెట్టి రాజాను ఎలమంచిలి ఎమ్మెల్యే కన్నబాబురాజు ప్రాధేయపడ్డారు. అచ్యుతాపురం-అనకాపల్లి రోడ్డు అత్యంత దుర్భరంగా, ప్రమాదకరంగా మారిందని మంత్రికి ఫోన్లో వివరించారు. ఈ ఒక్క రోడ్డు వేయించి పుణ్యం కట్టుకోవాలని దీనంగా కోరారు. శుక్రవారం అచ్యుతాపురం వచ్చిన ఎమ్మెల్యే దృష్టికి నేతలు ఈ రోడ్డు దుస్థితిని తీసుకెళ్లారు. ఆయన అక్కడే మంత్రితో ఫోన్లో మాట్లాడారు. ఆర్‌అండ్‌బీ ఉన్నతాధికారులను పంపిస్తాను, మాట్లాడాలని మంత్రి చెప్పగా 'నా దగ్గరకు అధికారులు వద్దు.. రోడ్డు పనులు చేయిస్తే చాలు' అన్నారు. రోడ్డు గోతుల్లో నుంచి వెళ్లలేక ప్రజలు శాపనార్థాలు పెడుతుంటే వినలేకపోతున్నానని చెప్పారు. దాంతో మంత్రి దాడిశెట్టి రాజా.. దీనిపై వెంటనే చర్యలు తీసుకొని మరమ్మతులు చేయిస్తానన్నారు. రోడ్డు మరమ్మతులకు ప్రభుత్వం రూ.80లక్షలు మంజూరు చేసినా అధికారులు పనులు చేయించట్లేదని మంత్రికి ఎమ్మెల్యే వివరించారు. ఎనిమిది టన్నుల సామర్థ్యమున్న ఈ రోడ్డుపై 60 టన్నుల బరువున్న టిప్పర్లు తిరగడం వల్ల రోడ్డు త్వరగా పోతోందని, కాసులు వేటలో పడి అధికారులు కేసులు పెట్టట్లేదని ఆరోపించారు.

Date : 08/04/2023 EditionName : ANDHRA PRADESH( VISAKHAPATNAM ) PageNo :

ఈనాడు
epaper.eenadu.net

# చెరకు రైతుల బకాయిలు చెల్లించాలి

**భాజపా ఆందోళన**

**చోడవరం, న్యూస్‌టుడే:** గోవాడ చక్కెర కర్మాగారానికి చెరకు సరఫరా చేసిన రైతులకు బకాయిలు చెల్లించనందుకు నిరసనగా జిల్లా భాజపా అధ్యక్షుడు ద్వారపురెడ్డి పరమేశ్వరరావు సారథ్యంలో కర్మాగారం వద్ద నాయకులు బైఠాయించారు. చెరకు గడలను పట్టుకుని నిరసన తెలిపారు. నెలల తరబడి రైతులను నగదు కోసం తిప్పడం మంచిది కాదని పేర్కొన్నారు. 15 రోజులలోగా నగదు చెల్లింపులు చేయకపోతే రైతులతో పెద్ద ఎత్తున ఆందోళనకు దిగుతామని హెచ్చరించారు. ఈ మేరకు యాజమాన్యానికి శుక్రవారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా పరమేశ్వరరావు మాట్లాడుతూ 2022-23 గానుగాట కాలానికి కర్మాగారానికి రైతులు 2.22 లక్షల టన్నుల చెరకును సరఫరా చేశారని, దీనిలో 22 వేల టన్నులకు మాత్రమే టన్నుకు రూ.2,500



గోవాడ చక్కెర కర్మాగారం ముందు బి-ఎన్ రహదారిపై బైఠాయించిన నాయకులు

రైతుల బ్యాంకు ఖాతాలకు జమ చేశారని వివరించారు. మిగిలిన రెండు లక్షల టన్నులకు చెల్లించాల్సిన నగదు మాటేమిటని ఆయన ప్రశ్నించారు. తక్షణమే చెల్లింపులు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. చోడవరం మండల పార్టీ అధ్యక్షుడు అమర్‌నాథ్, నాయకులు ఈర్లె శ్రీరామ్మూర్తి, చిరిగిరిశెట్టి చిన వెంకయ్యదొర, రామరాజు, చదరం నాగేశ్వరరావు, రాజేష్, వెంకట లక్ష్మి, సాయిరామ్ తదితరులు పాల్గొన్నారు.

Date : 08/04/2023 EditionName : ANDHRA PRADESH ( ANAKAPALLI ) PageNo :

ఈనాడు
epaper.eenadu.net



నాయకులతో మాట్లాడుతున్న వంగలపూడి అనిత

## ప్రభుత్వ వైఫల్యాలపై ప్రజల్లోకి: అనిత

**పాయకరావుపేట, న్యూస్‌టుడే:** వైకాపా ప్రభుత్వ వైఫల్యాలను ప్రజలకు వివరించేందుకు ఇంటింటికి వెళ్లాలని తెలుగు మహిళ రాష్ట్ర అధ్యక్షురాలు వంగలపూడి అనిత సూచించారు. పేట పట్టణంలోని తెదేపా కార్యాలయంలో శుక్రవారం గ్రామాల వారీగా తెదేపా నాయకులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. గ్రామస్థాయిలో ఓటర్లను కలిసేందుకు క్లస్టర్ల ఏర్పాటు, సాధికార సభ్యుల నియామకం తదితర అంశాలపై చర్చించారు. జగన్‌మోహన్‌రెడ్డి పాలనపై తీవ్ర వ్యతిరేకత ఉందన్నారు. వచ్చే ఎన్నికల్లో తెదేపా అధికారంలోకి రావడం ఖాయమన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటమితో వైకాపా నాయకుల గుండెల్లో రైళ్లు పరిగెడుతున్నాయని పేర్కొన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలన్నీ బుట్టదాఖలు చేశారని చెప్పారు. ప్రతి ఇంటికి వెళ్లి సమస్యలు తెలుసుకోవాలన్నారు. నిత్యావసర వస్తువుల ధరలు, విద్యుత్తు ఛార్జీలు ఎంత పెరిగాయో వివరించాలని సూచించారు. క్లస్టర్ ఇన్‌ఛార్జిలు నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉండాలన్నారు. తెదేపా మండల అధ్యక్షుడు పెదిరెడ్డి చిట్టిబాబు, నాయకులు కాశీవిశ్వనాథ్, శ్రీను, విలియంకేరీ, పద్మ, రాంబాబు, వెంకటేశ్వరరావు, రమణ, రమాకుమారి, అప్పారావు, ప్రసాద్, శాంతమ్మ పాల్గొన్నారు.

Date : 08/04/2023 EditionName : ANDHRA PRADESH( ANAKAPALLI ) PageNo :

ఈనాడు
epaper.eenadu.net

## కష్టపడే కార్యకర్తలకు తెదేపాలో గుర్తింపు

**నర్సీపట్నం అర్బన్, న్యూస్‌టుడే:** పార్టీ కోసం కష్టపడుతున్న కార్యకర్తలందరినీ తెదేపా అధిష్ఠానం గుర్తుంచుకుంటుందని మాజీ మంత్రి చింతకాయల అయ్యన్నపాత్రుడు పేర్కొన్నారు. రాష్ట్ర స్థాయిలో ఉత్తమ పనితీరు కనబరిచిన తెదేపా అనకాపల్లి క్లస్టర్ ఇన్‌ఛార్జి పోలవరపు త్రినాథ్‌ను శుక్రవారం అయ్యన్న సత్కరించారు. వచ్చే ఎన్నికల్లో చంద్రబాబును ముఖ్యమంత్రి చేసేందుకు కార్యకర్తలంతా కృషి చేయాలన్నారు. అనకాపల్లి మాజీ ఎమ్మెల్యే పీలా గోవిందసత్యనారాయణ, టీసీ సాధికార సమితి (గవర) రాష్ట్ర ఇన్‌ఛార్జి మళ్ల సురేంద్ర పాల్గొన్నారు.



త్రినాథ్‌ను సత్కరించిన మాజీ మంత్రి అయ్యన్న, చిత్రంలో మాజీ ఎమ్మెల్యే పీలా గోవింద, మళ్ల సురేంద్ర

Date : 08/04/2023 EditionName : ANDHRA PRADESH( ANAKAPALLI ) PageNo :

ABN ఆంధ్రజ్యోతి

# కొలిక్కిరాని చోరీ కేసు విచారణ





బాజాజ్ షోరూంలో సీసీ కెమెరా ఆను పరిశీలిస్తున్న పోలీసులు (ఇన్‌సెట్‌లో) మాకవరపాలెం బస్టాండ్ వద్ద నిరుపయోగంగా ఉన్న సీసీ కెమెరా

**మాకవరపాలెం, ఏప్రిల్ 7:** మండలంలోని దుంగలవానిపాలెం కూడలిలో జరిగిన చోరీ కేసుపై విచారణ కొనసా...గుతోంది. ఇండియన్ ఓవర్సీస్ బ్యాంకులో సచివాలయ ఉద్యోగి డ్రా చేసిన నగదు (బ్యాగు)ను చోరులు దొంగిలించి ఐదు రోజులు గడిచినా కేసు ఓ కొలిక్కి రాలేదు. సీసీ కెమెరాలు పనిచేయకపోవడంతో దొంగలను పట్టుకోవడంలో జాప్యం జరుగుతోంది.

- ఐదు రోజులైనా పట్టుబడని దొంగలు
- చోరుల కోసం కొనసా...గుతున్న పోలీసు గాలింపు
- సీసీ కెమెరాలు పనిచేయక కేసు ఛేదనలో జాప్యం

మాకవరపాలెం ఇండియన్ ఓవర్సీస్ బ్యాంకు నుంచి శెట్టిపాలెం సచివాలయ కార్యదర్శి నవ్యశ్రీ ఈ నెల 3వ తేదీన 16,15,750 లక్షల రూపాయలను డ్రా చేశారు. ఈ నగదును బ్యాగులో పెట్టుకుని ఆమె వెళ్తుండగా దుంగలవానిపాలెం కూడలిలో దొంగలు పల్సర్ బైకుపై వచ్చి చోరీ చేశారు. నిత్యం రద్దీగా ఉండే ఈ మార్గంలో చోరులు దర్జాగా తప్పించుకోవడం విశేషం. ఇది జరిగి ఐదు రోజులు గడిచినా కేసు విచారణ ఓ కొలిక్కి రాలేదు. అయితే సీసీ కెమెరాలు పనిచేయకపోవడంతోనే దొంగలను పట్టుకోవడంతో జాప్యం జరుగుతున్నదని సమాచారం. కాగా, గతంలో చంద్రయ్యపాలెం నుంచి శెట్టిపాలెం వరకూ మెయిన్ రోడ్డులో అప్పటి ఎస్ఐ కరక రాము కొంత మంది సహాయంతో ఎక్కడికక్కడ సీసీ కెమెరాలను ఏర్పాటు చేశారు. మాకవరపాలెం బస్టాండ్, సచివాలయం, తామరం, రాచపల్లి, అన్‌రాక్ కంపెనీకి వెళ్లే రహదారి, దాలింపేట, శెట్టిపాలెం కూడళ్లలో సీసీ కెమెరాలు ఉండేవి. దీనివల్ల ఎటువంటి ప్రమాదాలు, దొంగతనాలు జరిగినా వెంటనే ఛేదించేవారు. ఆయన బదిలీ అనంతరం సీసీ కెమెరాల నిర్వహణను పట్టించుకోకపోవడంతో ప్రస్తుతం పనిచేయడం లేదు. దీంతో సచివాలయ కార్యదర్శికి సంబంధించిన నగదు చోరీ కేసు ఛేదనలో తీవ్ర జాప్యం జరుగుతోంది. ఫలితంగా బజాజ్, హీరో హోండా షోరూంలలో ఉన్న సీసీ కెమెరాల ఫుటేజీలతో పోలీసులు ఐదు రోజులుగా నానా తంటాలు పడుతున్నారు. ఇప్పటికైనా అధికారులు మెయిన్ రోడ్డులో ఉన్న సీసీ కెమెరాలు పనిచేసేలా తగిన చర్యలు చేపట్టాలని మండల ప్రజలు కోరుతున్నారు.

ఈనాడు
epaper.eenadu.net

# అచ్యుతాపురం రహదారిని గాలికొదిలేశారా?

## అఖిలపక్ష నాయకుల ఆందోళన



మునగపాకలో రాస్తారోకో చేస్తున్న అఖిలపక్ష నాయకులు

**మునగపాక, న్యూస్‌టుడే:** అనకాపల్లి-అచ్యుతాపురం రహదారికి తక్షణమే మరమ్మతులు చేపట్టి ప్రమాదాలు నివారించాలని కోరుతూ మునగపాకలో అఖిలపక్ష నేతలు, రైతు సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం రాస్తారోకో చేపట్టారు. ప్రభుత్వతీరును నిరసిస్తూ నినాదాలు చేశారు. ఈ ఆందోళనలో జనసేన మండలశాఖ అధ్యక్షుడు టెక్కలి పరశురామ్, జడ్పీటీసీ మాజీ సభ్యుడు జనపరెడ్డి శ్రీనివాసరావు, రైతుసంఘం అధ్యక్షుడు ఆడారి మహేష్, తెదేపా క్లస్టర్ ఇన్‌ఛార్జి మొల్లేటి సత్యనారాయణ మాట్లాడుతూ వైకాపా అధికారం చేపట్టిన నాటి నుంచి అచ్యుతాపురం రహదారి అభివృద్ధిని గాలికొదిలేసిందన్నారు. భారీ వాహనాల రాకపోకలు ఆపినట్లు ఆర్అండ్‌బీ అధికారులు బోర్డు ఏర్పాటుచేసి మమ అనిపించారన్నారు. రాస్తారోకోతో అనేక వాహనాలు నిలిచిపోయాయి. జనసేన పార్టీ నాయకులు పాలిపిని రాము, వేగి కుమార్, దాడి సాంబమూర్తి, బూడిద శ్రీను, దిమ్మల శివ, కాశీ పాల్గొన్నారు.

Date : 08/04/2023 EditionName : ANDHRA PRADESH( ANAKAPALLI ) PageNo :

ఈనాడు
epaper.eenadu.net

# 'వైకాపా పాలనలో వ్యవసాయరంగం నిర్వీర్యం'

నెహ్రూచౌక్ (అనకాపల్లి), న్యూస్‌టుడే: వైకాపా పాలనలో వ్యవసాయరంగాన్ని నిర్వీర్యం చేసిందని మాజీ ఎమ్మెల్యే పీలా గోవిందసత్యనారాయణ పేర్కొన్నారు. మండలంలో మేజర్ పంచాయతీ తుమ్మపాల వద్ద శారదానది ఎల్లయ్య గ్రోయిన్లను పార్టీ నాయకులతో కలిసి శుక్రవారం పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ మంత్రి గుడివాడ అమర్‌నాథ్‌కు రైతుల సమస్యల కన్న భూదందాలపైనే శ్రద్ధ ఎక్కువన్నారు. పార్టీ అధికారంలోకి వచ్చి మూడేళ్లు గడిచినా గ్రోయిన్లకు మరమ్మతులు చేయలేదన్నారు. గ్రోయిన్ల శిథిలావస్థకు చేరుకోవడంతో రైతులకు సాగునీరు ఎలా అందుతుందన్నారు. మంత్రికి రైతులుకన్నా ప్యాకేజీల మీదే ఆసక్తి చూపుతున్నారని తెలిపారు. ఆనకట్టలు, గ్రోయిన్లు దెబ్బతిని రైతులు కన్నీరు పెట్టుకుంటే మంత్రి అమర్‌నాథ్‌కు కనిపించడం లేదని ఆరోపించారు. అంతకముందు కాఫీ విత్ క్యాడర్ కార్యక్రమాన్ని నిర్వహించి పార్టీ శ్రేణులను ఉత్తేజపరిచారు. పార్టీ నాయకులు కోణతాల శ్రీనివాసరావు, కర్రి బాబీ, ఆడారి గోవిందరావు, నడిపల్లి గణేష్, రాపేటి రామ్‌కుమార్, చదరం కాశీ, కరణం శ్రీనివాసరావు, జయరాజు పాల్గొన్నారు.


దెబ్బతిన్న గ్రోయిన్‌ను పరిశీలిస్తున్న తెదేపా నాయకులు

ఈనాడు
epaper.eenadu.net

# సమస్యలుంటే చెప్పండి.. పరిష్కరిస్తా : ఎమ్మెల్యే

ఎస్.రాయవరం, న్యూస్‌టుడే: రాష్ట్ర భవిష్యత్తు బాగుండాలంటే జగనన్నే మళ్లీ రావాలని ఎమ్మెల్యే గొల్ల బాబూరావు పేర్కొన్నారు. మండలంలోని గోకులపాడులో శుక్రవారం జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమం నిర్వహించారు. ముందుగా అంబేడ్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. నాయకులు, గృహసారథులు, సచివాలయ కన్వీనర్లతో కలిసి ఇంటింటికీ వెళ్లి సంక్షేమ పథకాల లబ్ధి గురించి అడిగి తెలుసుకున్నారు. ఏ పథకాలు అందుతున్నాయి, ఎంతమేర లబ్ధి పొందారని ఆరాతీశారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను వివరించారు. సమస్యలుంటే చెప్పండి.. పరిష్కరిస్తానని చెప్పారు. బ్రోచర్లు అందించడంతోపాటు ఇళ్లకు స్టిక్కర్లు అంటించారు. వ్యవసాయ సలహా మండలి జిల్లా అధ్యక్షుడు చిక్కాల రామారావు, ఉప సర్పంచి అద్దేపల్లి బాబూరావు, మాజీ సర్పంచి అద్దేపల్లి నూకినాయుడు, సర్వసిద్ధి సర్పంచి కురందాసు గణేష్, నాయకులు మాతా గురునాథరావు, మణిరాజు, శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.


లబ్ధిదారులకు బ్రోచర్ అందిస్తున్న ఎమ్మెల్యే బాబూరావు

★ పేదలకు అందుతున్న సంక్షేమ పథకాలు చూసి వైకాపాకు ఓటు వేయాలని ఎమ్మెల్యే రమణమూర్తిరాజు కోరారు. అచ్యుతాపురంలో మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమం నిర్వహించారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీల్లో 98.5శాతం అమలుచేసి జగన్ దేశానికే ఆదర్శంగా నిలిచారన్నారు. తెదేపాకు, వైకాపాకు ఉన్న తేడాను ప్రజలు గమనించాలన్నారు.

## మత్స్యకారులకు ప్యాకేజీ

రాంబిల్లి, అచ్యుతాపురం, న్యూస్‌టుడే: పార్టీలకు అతీతంగా అర్హులైన ప్రతి కుటుంబానికి సంక్షేమ పథకాలు అందిస్తున్న ఘనత వైకాపా ప్రభుత్వానిదేనని ఎమ్మెల్యే రమణమూర్తి రాజు చెప్పారు. పెదకలవలాపల్లిలో శుక్రవారం నిర్వహించిన గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో డీసీసీబీ మాజీ ఛైర్మన్ సుకుమారవర్మతో కలిసి ఆయన పాల్గొన్నారు. రాంబిల్లి వద్ద నిర్మించిన ప్రత్యామ్నాయ నావికా స్థావరం వల్ల మత్స్యకారులకు తీర్చలేని అన్యాయం జరిగిందని ఎమ్మెల్యే ఆవేదన వ్యక్తంచేశారు. ఎన్నో కష్టాలు భరించి ఆరు గ్రామాల మత్స్యకారులు 150 రోజుల పాటు ఆందోళన నిర్వహించారన్నారు. ఈ విషయం సీఎం దృష్టికి తీసుకెళ్లడంతో రేషన్‌కార్డు ఉన్న వారికి రూ.1.30 లక్షల చొప్పున ప్యాకేజీ అందివ్వడానికి చర్యలు తీసుకున్నారన్నారు. వీటితోపాటు చిన్నా, పెద్దా తేడా లేకుండా బోట్లకు రూ. 2.50 లక్షలు అందివ్వనున్నట్లు చెప్పారు.

Date : 08/04/2023 EditionName : ANDHRA PRADESH( ANAKAPALLI ) PageNo :

ABN ఆంధ్రజ్యోతి

# రైతుల సమస్యలు మంత్రి అమర్‌కు పట్టవు

» మాజీ ఎమ్మెల్యే పీలా గోవింద



యల్లయ్య గ్రోయిన్ వద్ద నిరసన తెలుపుతున్న పీలా, నాయకులు

**తుమ్మపాల, మార్చి ఏప్రిల్ 7:** రైతులు ఎదుర్కొంటున్న సమస్యలు రాష్ట్ర మంత్రి గుడివాడ అమర్‌నాథ్‌కు ఏ మాత్రం పట్టవని మాజీ ఎమ్మెల్యే పీలా గోవింద సత్యనారాయణ ఆరోపించారు. శుక్రవారం శారదానదిలోని యల్లయ్య గ్రోయిన్‌ను టీడీపీ నాయకులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గ్రోయిన్లు తీవ్రంగా దెబ్బతిని ఉండడంతో రైతులు పొలాలకు నీరు ఎలా అందుతుందని ప్రశ్నించారు. నాలుగేళ్లలో ఇరిగేషన్ పనుల కోసం ఒక్క రూపాయి ఖర్చు చేసిన దాఖలాలు లేవన్నారు. రైతు ప్రభుత్వం అని చెప్పే వైసీపీ నాయకులు రైతులను నట్టేట ముంచుతున్నారన్నారు. దెబ్బతిన్న గ్రోయిన్లు, ఆనకట్టలను నిర్మించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు కొణతాల శ్రీనివాసరావు, కర్రి బాబీ, ఆడారి గోవిందరావు, నడిపల్లి గణేష్, రాపేటి రామ్‌కుమార్, చదరం కాశీ, చెక్కల శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.

ABN ఆంధ్రజ్యోతి

# 'విద్యార్థులపై దాడి చేసిన ఎస్ఐపై కేసు నమోదు చేయాలి'

**అనకాపల్లి అర్బన్, ఏప్రిల్ 7:** ఇటీవల బాబు జగ్జీవన్‌రామ్ జయంతి కార్యక్రమంలో భాగంగా కళాశాల విద్యార్థులపై దాడి చేసిన ఎస్ఐపై కేసు నమోదు చేయాలని ప్రజా రాజకీయ వేదిక కన్వీనర్, న్యాయవాది కనిశెట్టి సురేష్ బాబు శుక్రవారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. ఎస్ఐపై వచ్చిన ఆరోపణలకు అతన్ని కేవలం ఎస్పీ కార్యాలయానికి సరెండర్ చేసి వదిలేశారని, కానీ అతనిపై ఎటువంటి చర్యలు తీసుకోలేదన్నారు. ఎఫ్ఐఆర్ నమోదు చేసి విచారణ జరిపించాలని సురేష్‌బాబు డిమాండ్ చేశారు.

Date: 08/04/2023, Edition: ANAKAPALLI(ANAKAPALLI DISTRICT), Page: 7
Source : https://epaper.andhrajyothy.com

సాక్షి

# మనస్తాపంతో వివాహిత ఆత్మహత్య



శ్రీదేవి మృతదేహం

**రోలుగుంట:** మండలంలో కొమరవోలు గ్రామానికి చెందిన వివాహిత శుక్రవారం తన ఇంట్లో ఉరేసుకుని ఆత్మహత్యకు పాల్పడింది. ఎస్సై నాగ కార్తీక్ వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన ఇర్లే రాముతో మాకవరపాలెం మండలం భీమబోయినపాలెంకు చెందిన శ్రీదేవితో ఏడాదిన్నర క్రితం వివాహమైంది. వీరికి ఏడు నెలల పాప ఉంది. భర్త రాము జీవనోపాధి కోసం ఒడిశా వెళ్లి ఓ ప్రైవేటు కంపెనీలో పని చేస్తున్నాడు. ఈ నేపథ్యంలో మూణ్నెల్లుగా ఆమెను దూరం పెడుతున్నాడు. పాప పుట్టిన తర్వాత ఇంటికి రాలేదు. వీటికి ఆర్థిక ఇబ్బందులు తోడవడంతో తీవ్ర మనస్తాపానికి గురైన ఆమె ఇంట్లోనే ఫ్యాన్‌కు ఉరేసుకుంది. స్థానికుల సమాచారంతో ఎస్సై సంఘటన స్థలాన్ని పరిశీలించారు. శవ పంచనామా నిర్వహించి నర్సీపట్నం ఏరియా ఆస్పత్రికి మృతదేహాన్ని తరలించినట్టు ఎస్సై తెలిపారు.

Date: 08/04/2023, Edition: Anakapalle (Anakapalle District), Page: 10
Source : https://epaper.sakshi.com/

సాక్షి

# రోడ్డు ప్రమాదంలో గాయపడిన మహిళ మృతి



రుత్తల చినతల్లి మృతదేహం

**యలమంచిలి:** రోడ్డు ప్రమాదంలో గాయపడిన ఓ మహిళ కేజీహెచ్‌లో చికిత్స పొందుతూ శుక్రవారం రాత్రి మృతి చెందినట్టు యలమంచిలి రూరల్ ఎస్‌ఐ సన్ని బాబు తెలిపారు. మండలంలో పురుషోత్తపురం గ్రామానికి చెందిన రుత్తల చినతల్లి (49)పొలం పనులు ముగించుకుని ఇంటికి వెళ్లే క్రమంలో గురువారం జాతీయ రహదారి దాటుతుండగా తుని నుంచి యలమంచిలి వైపు వస్తున్న బైక్ ఢీకొంది. ఈ ప్రమాదంలో చినతల్లి తీవ్రంగా గాయపడినట్టు ఎస్‌ఐ చెప్పారు.ఆమెను కేజీహెచ్‌కు తరలించగా అక్కడ చికిత్స పొందుతూ మృతి చెందినట్టు ఎస్‌ఐ తెలిపారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేన్నట్టు ఆయన చెప్పారు

Date: 08/04/2023, Edition: Anakapalle (Anakapalle District), Page: 10
Source : https://epaper.sakshi.com/

epaper.eenadu.net

## ఉపాధి పనికొచ్చి.. ఊపిరొదిలి..

ఎలమంచిలి గ్రామీణం, న్యూస్‌టుడే: మండలంలోని పోతిరెడ్డిపాలెం గ్రామంలో పనిచేస్తూ ఉపాధి కూలి అక్కడికక్కడే మృతి చెందింది. ప్రతిరోజులాగే స్థానిక చెరువు సమీపంలో ఉపాధి హామీ పనులకు వెళ్లిన ఇత్తంశెట్టి చెల్లయ్యమ్మ (65) పనిచేస్తూ ఒక్కసారిగా కుప్పకూలి పోయింది. దీన్ని గమనించిన తోటి కూలీలు గ్రామంలోకి తీసుకువచ్చారు.



చెల్లయ్యమ్మ (పాత చిత్రం)

అయితే అప్పటికే ఆమె మృతి చెందడంతో కూలీలు ఆందోళనకు గురయ్యారు. ఆమెకు కొడుకు అప్పలనాయుడు ఉన్నాడు. సర్పంచి ఇత్తంశెట్టి సన్యాసినాయుడు తదితరులు నివాళులర్పించారు.

Date : 08/04/2023
EditionName : ANDHRA PRADESH ( ANAKAPALLI ) PageNo

సాక్షి

# ప్రేమ విఫలమై.. ఒడిశా కూలీ ఆత్మహత్య

**కశింకోటలో ఇటుక బట్టీ పనులకు వచ్చి అఘాయిత్యం**



చెట్టుకు ఉరేసుకుని వేలాడుతున్న ఒడిశా కూలీ మృతదేహాన్ని పరిశీలిస్తున్న పోలీసులు

**కశింకోట:** ప్రేమలో విఫలమైన ఒడిశా కూలీ మనస్తాపంతో ఉరేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఈ సంఘటన కశింకోటలోని శారదానది అవతల ఇటుకల బట్టీ ప్రాంతంలో గురువారం రాత్రి చోటు చేసుకుంది. ఎస్ఐ ఎ. ఆదినారాయణరెడ్డి వివరాల ప్రకారం.. ఒడిశా రాష్ట్రంలోని కోర్లమాల్ గ్రామానికి చెందిన గోవర్ధన్‌బాగ్ (21) మూడు నెలల క్రితం అక్కడి అమ్మాయిని ప్రేమించి పెళ్లి చేసుకోవడానికి ప్రయత్నించగా, అందుకామె నిరాకరించింది. దాంతో కశింకోటలోని శారదానది అవతల ఇటుకల బట్టీలో పని చేయడానికి ఒడిశా నుంచి వచ్చి నెల రోజులు తర్వాత తిరిగి తన స్వగ్రామానికి వెళ్లాడు. అక్కడ మళ్లీ ప్రేమికురాలితో ప్రేమను సఫలీకృతం చేసుకోవడానికి విశ్వప్రయత్నం చేసినా ఫలించలేదు. ఈ క్రమంలో తల్లిదండ్రులు నచ్చజెప్పడంతో మళ్లీ కశింకోట ఇటుకల బట్టీలో పనికి ఇటీవల వచ్చాడు. అప్పటి నుంచీ ప్రేమికురాలిపై ధ్యాస పోలేదు. సెల్‌ఫోన్ ద్వారా ప్రయత్నించినప్పటికీ ఆమె నుంచి స్పందన కరవైంది. దీంతో తాను ఆత్మహత్య చేసుకుంటున్నానని తండ్రి చముదుబాగ్‌కు ఫోన్లో గురువారం రాత్రి సమాచారం అందించాడు. అనంతరం బట్టీ ప్రాంతంలో చెట్టుకు ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. శుక్రవారం స్థానికులు, ఇటుకల బట్టీ యజమాని పి. చంద్రశేఖర్‌రెడ్డి ఇచ్చిన ఫిర్యాదు మేరకు మృతదేహానికి పోస్టుమార్టం నిర్వహించి, కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

సాక్షి

# భవనంపై నుంచి పడి కార్మికుడి మృతి

**రాంబిల్లి:** సెజ్‌లో వసుధ ఫార్మా కంపెనీలో శుక్రవారం భవనంపై నుంచి పడి తిరుమల రాజు వెంకట సుబ్బరాజు(32) అనే కార్మికుడు మృతి చెందినట్టు ఎస్ఐ దీనబంధు తెలిపారు. నక్కపల్లి మండలం వేంపాడు గ్రామానికి చెందిన వెంకట సుబ్బరాజు కాంట్రాక్టు కార్మికుడిగా పనిచేస్తున్నాడని తెలిపారు. భవనంపై గల రేకుల షెడ్డు వర్షానికి కారిపోతుండడంతో తారు అంటించేందుకు సుబ్బరాజు ప్రయత్నిస్తుండగా రేకులు విరిగిపోవడంతో 50 అడుగులపై నుంచి గ్రానైట్ ఫ్లోరింగ్ పై పడ్డాడు. దీంతో తలకు గాయమైనట్టు ఎస్ఐ చెప్పారు.అనకాపల్లి ఎన్టీఆర్ ఆస్పత్రికి తరలిస్తుండగా మార్గమధ్యంలో మృతిచెందినట్టు తెలిపారు. కేసు దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్ఐ చెప్పారు. మృతుడికి 3 నెలల క్రితం వివాహం అయింది. భార్య, తల్లి,తండ్రి తమ్ముడు ఉన్నారు. వీరిది వ్యవసాయ కూలి కుటుంబం.

Date: 08/04/2023, Edition: Anakapalle(Anakapalle District), Page: 10
Source : https://epaper.sakshi.com/

epaper.eenadu.net

## రోడ్డు ప్రమాదంలో ఫార్మా ఉద్యోగి మృతి



నరేశ్‌కుమార్ (పాతచిత్రం)

పరవాడ, న్యూస్‌టుడే: జాతీయ రహదారి సాలాపువానిపాలెం సమీపంలో గురువారం అర్ధ రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో ఫార్మా ఉద్యోగి ఒకరు మృతి చెందగా మరో ముగ్గురికి గాయలయ్యాయి. పరవాడ ఎస్సై తేజేశ్వరరావు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. కోటవురట్ల మండలం కైలాసపట్నం గ్రామానికి చెందిన సేనాపతి నరేశ్‌కుమార్(35), అనకాపల్లి మండలం సిరసపల్లి గ్రామానికి చెందిన చొప్పా త్రినాథరావు పరవాడ ఫార్మాసిటీలోని రాక్స్ ఫార్మా పరిశ్రమలో పనిచేస్తున్నారు. వీరిద్దరూ గురువారం ద్విచక్రవాహనం (స్కూటీ)పై విధులకు హాజరయ్యేందుకు వెళ్తుండగా సాలాపువానిపాలెం వద్ద వెనుక నుంచి వస్తున్న మరో ద్విచక్రవాహనం ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో నరేశ్‌కుమార్, త్రినాథరావుతో పాటు మరో ద్విచక్రవాహనంపై అగనంపూడి నిర్వాసిత కాలనీకు చెందిన శ్రీనివాసరావుతో పాటు వెనుక కూర్చొన్న మరో వ్యక్తి రవికి గాయాలు కావడంతో మొత్తం నలుగురిని 108 వాహనంపై అనకాపల్లి ఎన్‌టీఆర్ ఆసుపత్రికి తరలించారు. దారిలోనే నరేశ్‌కుమార్ మృతి చెందాడని వైద్యులు నిర్ధారించారు. త్రినాధరావు, శ్రీనివాసరావు, రవిని ఎన్‌టీఆర్ ఆసుపత్రి నుంచి మెరుగైన వైద్యం కోసం కేజీహెచ్‌కు తరలించారు. మృతుడు నరేష్‌కుమార్‌కు భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు. సీఐ పి. ఈశ్వరరావు ఆధ్వర్యంలో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై తేజేశ్వరరావు వెల్లడించారు.

Date : 08/04/2023 EditionName : ANDHRA PRADESH( ANAKAPALLI ) PageNo :

సాక్షి


# 10, 11 తేదీల్లో పైడిమాంబ పండగ



పెదముషిడివాడలో వెలసిన పైడిమాంబ ముఖ చిత్రం

**పరవాడ:** మండలంలోని పెదముషిడివాడ గ్రామంలో కొలువుదీరిన పైడిమాంబ గ్రామ దేవత పండగను ఈ నెల 10, 11 తేదీల్లో వైభవంగా నిర్వహించడానికి ఏర్పాట్లు పూర్తి చేశామని ఉత్సవ కమిటీ చైర్మన్ పల్లా అప్పారావు(కబడ్డీ) చెప్పారు. అమ్మవారి మహోత్సవాలను పురస్కరించుకుని ఆలయాన్ని రంగు రంగుల విద్యుత్ తోరణాలు, పూలతో అలంకరించి ముస్తాబు చేస్తారు. మంగళవారం వేకువ జాము నుంచి భక్తులు అమ్మవారిని దర్శించుకొని మొక్కులు చెల్లించుకుంటారు. ఆలయ ప్రాంగణంలో షామియానాలు, ఉచిత మజ్జిగ, మంచినీరు, ప్రసాదాన్ని అందించడానికి ఏర్పాట్లు చేశారు. తొలి రోజు సోమవారం తొలేళ్లలు పురస్కరించుకొని పులి వేషాలు, తప్పెటగుళ్ళు, సేవ గరిడీ, నేల వేషాలు, చిడతలు, మేదర బండి, పూసల డ్యాన్సులు, బళ్ల వేషాలు, డాన్స్ బేబీ డ్యాన్సు వంటి సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించనున్నారు. అదే రోజు రాత్రికి బాలు రైడ్స్ డ్యాన్సు, రేలారే రేలా, బస్టర్స్ డ్యాన్సు వంటి సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేశారు. అమ్మవారి అనుపు మహోత్సవంలో భాగంగా మంగళవారం ఉదయం 10 గంటలకు జిల్లా స్థాయి గుర్రపు స్వారీ పోటీలు ఏర్పాటు చేశారు. విజేతలకు నగదు బహుమతులు అందజేయనున్నారు. రాత్రికి తోడుపెద్దు గరిడి, మేదరబండి, పులివేషాలు, తప్పెడుగుళ్లు, బళ్ల వేషాలు వంటి సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేశారు.

## భక్తులకు ప్రత్యేక ఏర్పాట్లు



పైడిమాంబ అమ్మవారిని దర్శించుకొనే భక్తులకు ఆలయ ప్రాంగణంలో ప్రత్యేక ఏర్పాట్లు చేశాం. షామియానాలు, బారికేడ్లు, ఉచిత మంచి నీరు, మజ్జిగ, ప్రసాదం అందిస్తాం. రాత్రికి భారీ బాణ సంచాకాల్పుల నడుమ అమ్మవారి అనుపు మహోత్సవం వైభవంగా నిర్వహిస్తాం.

– పల్లా అప్పారావు,
ఉత్సవ కమిటీ చైర్మన్, పెదముషిడివాడ

సాక్షి

# హనుమాన్ శోభా యాత్ర రేపు

**అనకాపల్లిటౌన్ :** ఈ నెల 9న జరప తలపెట్టిన హనుమాన్ శోభాయాత్రలో ప్రతి రామభక్తుడు పాల్గొని, కార్యక్రమాన్ని జయప్రదం చేయాల్సిందిగా శోభాయాత్ర ప్రచారకుడు ఎం.జె.పి.కొండల రావు తెలిపారు. పట్టణంలోని గవరపాలెంలో శోభాయాత్రను పురస్కరించుకుని శుక్రవారం బైక్‌ర్యాలీని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హనుమాన్ శోభాయాత్ర పట్టణంలోని సుంకరమెట్ట జంక్షన్ నుంచి ప్రారంభమైన గవరపాలెం పార్కుసెంటర్, మెయిన్‌రోడ్డు, లక్ష్మీదేవిపేట, గాంధీనగర్, విజయరామరాజుపేట, నెహ్రూ చౌక్ మీదుగా మండలంలోని కొత్తూరు పంచాయతీ పరిధి హనుమాన్ విగ్రహం వరకూ కొనసాగుతుందన్నారు.

Date: 08/04/2023, Edition: Anakapalle(Anakapalle District), Page: 11
Source : https://epaper.sakshi.com/

సాక్షి

## ధర్నా విరమించిన కొప్పగొండుపాలెం గ్రామస్తులు

రాంబిల్లి: నేవీ మెయిన్ గేటు వద్ద నిర్వహిస్తున్న ధర్నాను కొప్పుగొండుపాలెం గ్రామస్తులు శుక్ర వారం విరమించారు. రెండు రోజుల క్రితం వాడనర్సాపురం, కొత్తపట్నం గ్రామాలవారు ధర్నాను విరమించిన సంగతి తెలిసిందే. కొప్పుగొండుపాలెం గ్రామస్తులకు జీవనభృతి మంజూరు కాకపోవడంతో ధర్నా కొనసాగించారు. అయితే కలెక్టర్ రవి పట్టాన్‌శెట్టి జీవనభృతి వచ్చేలా చూస్తానని హామీ ఇవ్వడంతో ధర్నా విరమించినట్లు ఈ గ్రామ నాయకులు తెలిపారు.

ఈనాడు
epaper.eenadu.net

### కలాసీల సమస్య పరిష్కరించాలి

రాంబిల్లి, న్యూస్‌టుడే: రసూల్ డెకర్ పరిశ్రమ కలాసీల సమస్యను తక్షణమే పరిష్కరించేందుకు అధికారులు చర్యలు తీసుకోవాలని సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి జి.కోటేశ్వరరావు డిమాండు చేశారు. కలాసీల ఆందోళన శిబిరాన్ని శుక్రవారం ఆయన సందర్శించి మద్దతు తెలిపారు. గతంలో జరిగిన ఒప్పందం ప్రకారం లోడింగ్, అన్‌లోడింగ్ పనులకు డబ్బులు ఇవ్వాలని ఆయన కోరారు. పరిశ్రమ గేటు ముందు కళాసీలు వంటావార్పుతో నిరసన తెలిపారు.

Date : 08/04/2023
EditionName : ANDHRA PRADESH( ANAKAPALLI )
PageNo :

ఈనాడు
epaper.eenadu.net

### 'ప్రమాదాలపై స్పందన కరవు'

కొత్తూరు (అనకాపల్లి), న్యూస్‌టుడే: ప్రత్యేక ఆర్థిక మండలి, ఫార్మా పరిశ్రమల్లో తరచూ జరుగుతున్న ప్రమాదాలపై సమగ్ర విచారణ జరిపించాలని ఏఐటీయూసీ జిల్లా నాయకుడు రాజాన దొరబాబు డిమాండ్ చేశారు. తరచూ ప్రమాదాలు జరుగుతున్నా అధికార యంత్రాంగం సరైన రీతిలో స్పందించడం లేదన్నారు.

### శోభాయాత్ర జయప్రదం చేయండి

కొత్తూరు (అనకాపల్లి): అనకాపల్లిలో ఆదివారం జరిగే హనుమాన్ శోభాయాత్రను జయప్రదం చేయాలని విశ్వహిందూ పరిషత్ రాష్ట్ర కమిటీ సభ్యుడు శ్రీకాళహస్తి కోరారు. అనకాపల్లి పట్టణం, గ్రామాల్లో శుక్రవారం ఆయన వీహెచ్‌పీ ప్రతినిధులతో విస్తృతంగా పర్యటించారు.

ఈనాడు
epaper.eenadu.net

## బాగున్న రోడ్డే తిరిగి నిర్మిస్తాం..

అచ్యుతాపురం, న్యూస్‌టుడే: అత్యంత ప్రమాదకరంగా ఉన్న అచ్యుతాపురం-అనకాపల్లి రోడ్డుకు కనీస మరమ్మతులు చేయడానికి ముందుకురాని ఆర్‌అండ్‌బీ అధికారులు అందంగా కనిపిస్తున్న రోడ్డు తిరిగి నిర్మించడానికి ఉత్సాహం చూపారు. ప్రమాదకరమైన గోతులు, ఎగిసి పడుతున్న ధూళితో రోజూ రాకపోకలు సాగించే వేలాది మంది వాహనచోదకులకు నరకం చూపిస్తున్న ప్రధాన రహదారిని పట్టించుకోని జిల్లా యంత్రాంగం కేవలం ఐదు గ్రామాలకు ఉపయోగపడే రోడ్డును మాత్రం రూ. కోటితో తిరిగి నిర్మించే పనులను చేపట్టింది. అచ్యుతాపురం మండలంలో తిమ్మరాజుపేట నుంచి మునగపాక మండలం కుమారపురం వరకు 6.1 కిలోమీటర్ల ఆర్‌అండ్‌బీ రోడ్డు నిర్మాణ పనులు రెండురోజులుగా చకచకా జరుగుతున్నాయి. ఈ రోడ్డు పనులు చూసిన ప్రజలు బాగున్నా రోడ్డుపై మళ్లీ తారువేసే బదులు అచ్యుతాపురం-అనకాపల్లి రోడ్డులో గోతులు పూడ్చించాలని సిబ్బంది కోరారు.



తిమ్మరాజుపేట నుంచి కుమారపురం వరకు వేస్తున్న తారురోడ్డు

Date : 08/04/2023 EditionName : ANDHRA PRADESH( ANAKAPALLI ) PageNo :

epaper.eenadu.net

# ఉపాధి హామీ పథకంలో పనులు కల్పించండి

రావికమతం, న్యూస్‌టుడే: తమకు ఉపాధి హామీలో పనులు కల్పించాలని జీలుగులోవ ఆదివాసులు కోరుతున్నారు. ఈ గ్రామంలో పీటీజీ కోందు తెగకు చెందిన ఎనిమిది కుటుంబాలు నివసిస్తున్నాయి. గ్రామానికి రోడ్డు సౌకర్యం లేకపోవడంతో మట్టితో కి.మీ మేర రోడ్డును ఏర్పర్చుకున్నా, అధికారులు వచ్చి పరిశీలించలేదని ఆదివాసులు కొర్రా గోసన్న, మహేష్, రాజిబాబు తదితరులు తెలిపారు. పనుల్లేక ఆర్థిక ఇబ్బందులు పడుతున్నాం. ఉపక్ష ఉపాధి పనులు కల్పించలేదు. మరోవైపు వర్షాలకు జీడి తోటలు దెబ్బతిని నష్టపోయామని వాపోయారు. అధికారులు స్పందించి వెంటనే ఉపాధి పనులు కల్పించకుంటే ఈనెల 18న కలెక్టర్ కార్యాలయం వద్ద నిరసన కార్యక్రమం చేపడతామని స్పష్టం చేశారు.



కార్డులు ప్రదర్శిస్తున్న ఆదివాసులు

Date : 08/04/2023 EditionName : ANDHRA PRADESH ( ANAKAPALLI ) PageNo :

ABN ఆంధ్రజ్యోతి

# ఇష్టం లేకపోతే జగనన్న స్టిక్కర్ అంటించం

- ప్రతి ఇంటికీ వెళ్లి అభిప్రాయాలు సేకరిస్తాం
- వైసీపీ పాలనపై అసంతృప్తి తెలుసుకునేందుకే ఈ పరీక్ష
- ప్రభుత్వ విప్ కరణం ధర్మశ్రీ



సమావేశంలో మాట్లాడుతున్న ప్రభుత్వ విప్ ధర్మశ్రీ

చోడవరం, ఏప్రిల్ 7: 'ఇష్టం లేని వారి ఇంటికి జగనన్న స్టిక్కర్ అంటించం. మా పాలనపై ప్రజల్లో ఉన్న అసంతృప్తిని తెలుసుకునేందుకే ఈ సర్వే కార్యక్రమం నిర్వహిస్తున్నాం' అని ప్రభుత్వ విప్, వైసీపీ జిల్లా అధ్యక్షుడు కరణం ధర్మశ్రీ తెలిపారు. తన కార్యాలయంలో శుక్రవారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. వైసీపీ పాలనపై ప్రజలకు ఉన్న అభిప్రాయం స్పష్టంగా తెలుసుకునేందుకు జిల్లాలోని అన్ని నియోజకవర్గాల్లో 'మా నమ్మకం నువ్వే జగన్' పేరిట సర్వే కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు. ఇది ఒక రకంగా తమ ప్రభుత్వం, తమపై ప్రజల్లో సంతృప్తి ఉందా? లేక అసంతృప్తి ఉందా? అనేది తెలుసుకోవడానికి జరిగే ప్రయత్నమని ఆయన స్పష్టం చేశారు. 14 రోజుల పాటు సాగే ఈ కార్యక్రమం ద్వారా నాయకులు, గృహ సారథులు, సచివాలయ కన్వీనర్లు, వలంటీర్లు ప్రతి కుటుంబాన్ని పలకరించి ప్రభుత్వం సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను వివరిస్తారని, తమ పాలన తీరుపై అభిప్రాయాలు సేకరిస్తారని చెప్పారు. సంక్షేమ పథకాల అమలులో గత ప్రభుత్వానికి, తమ ప్రభుత్వ పాలనకు గల తేడాను వివరిస్తూ కరపత్రాలు ఇవ్వడంతో పాటు ప్రజా మద్దతు పేరుతో ఉన్న పత్రాలను పంపిణీ చేస్తారన్నారు. సర్వే సందర్భంగా ప్రజలు తమ ప్రభుత్వంపై తెలిపే అభిప్రాయాలు స్పష్టంగా నమోదు చేస్తారన్నారు. ఈ సర్వే సందర్భంగా ప్రభుత్వంపై సంతృప్తి వ్యక్తం చేసిన వారి ఇళ్లకే 'మా నమ్మకం నువ్వే జగన్' అన్న స్టిక్కర్ అంటిస్తారన్నారు. దానితో పాటు వారికి మొబైల్ స్టిక్కర్ కూడా అందచేస్తారని తెలిపారు. స్టిక్కర్‌లు ఇష్టం లేని వ్యక్తులు తమకు వద్దని చెబితే అంటించేది లేదన్నారు. ఈ సమావేశంలో ఎంపీపీ గాడి కాసు, వైస్ ఎంపీపీ బైన ఈశ్వరరావు, సీనియర్ నాయకులు బొడ్డేడ సూర్యనారాయణ, పిన పోలు వెంకటేశ్వర్లు, వెంపలి ఆనంద్, ధన్నిన వెంకట రావు, బండి శ్రీను, డీవీ ఆర్‌వర్మ నరసింగరావు, దేవర పల్లి సత్య శ్రీనివాసరాజు తదితరులు పాల్గొన్నారు.

Date: 08/04/2023, Edition: ALLURI SEETHARAMARAJU(ALLURI SEETHARAMARAJU DISTRICT), Page: 7
Source : https://epaper.andhrajyothy.com

# పోలీస్ పహారా నడుమ గోకులపాడులో మా భవిష్యత్తు నువ్వే..

- ఒక సీఐ, ముగ్గురు ఎస్ఐలు, 25 మంది సిబ్బందితో బందోబస్తు
- బొలిశెట్టి, వీసం వర్గీయులు గైర్హాజరు
- సమాచారం ఇవ్వకుండా అవమానించారని తిమ్మాపురం సర్పంచ్ విమర్శ

ఎస్. రాయవరం, ఏప్రిల్ 7: నూతనంగా చేపట్టిన మా భవిష్యత్ నువ్వే.. కార్యక్రమాన్ని మండలంలోని తిమ్మాపురంలో శుక్రవారం ఎమ్మెల్యే గొల్ల బాబూరావు పోలీస్ పహారా నడుమ ప్రారంభించారు. ఇటీవల నక్కపల్లి, ఎస్.రాయవరం మండలాల్లో వైసీపీ నాయకుల మధ్య చోటుచేసుకున్న ఘర్షణల కారణంగా కార్యక్రమానికి ముందే సీఐ, ముగ్గురు ఎస్ఐలు 25 మంది పోలీసులు గ్రామానికి చేరుకొని పహారా కాశారు. కార్యక్రమాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే బాబూరావు గ్రామంలో కొన్ని ఇళ్లకు వెళ్లి ప్రభుత్వ పథకాల కోసం ప్రజలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ప్రతీ ఇంటికి వారి ఇష్టం మేరకు స్టిక్కర్లను అంటించారు. అనంతరం మొబైల్ నంబరుకు మిస్ కాల్ ఇప్పించారు. ఈ కార్యక్రమానికి ఎస్.రాయవరం మండలానికి చెందిన వైసీపీ జిల్లాస్థాయి నేత బొలిశెట్టి గోవిందరావుతోపాటు ఎంపీపీ, జడ్పీటీసీ సభ్యుడు, వైస్ ఎంపీపీ, మెజారిటీ సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులు హాజరుకాలేదు. అలాగే నక్కపల్లి మండలానికి చెందిన కాపు కార్పొరేషన్ డైరెక్టర్ వీసం రామకృష్ణ వర్గీయులు కూడా గైర్హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ చిక్కాల రామారావు, స్థానిక నాయకులు పొలిశెట్టి పెదఈశ్వరరావు, అద్దేపల్లి నూకినాయుడు, గుర్నాథరావు పాల్గొన్నారు.

### సమాచారం ఇవ్వకుండా అవమానించారు

**కర్రి సత్యనారాయణ, తిమ్మాపురం సర్పంచ్**

నా పంచాయతీ పరిధి అయిన గోకులపాడులో నిర్వహించిన మా నమ్మకం నువ్వే.. కార్యక్రమాన్ని ప్రారంభానికి సమచారం ఇవ్వలేదు. ప్రోటోకాల్ ప్రకారం నాకు సమాచారం ఇవ్వాలి. కానీ వైసీపీ సర్పంచ్ అయిన నాకు సమాచారం ఇవ్వకుండా అవమానించారు. పార్టీ పెద్దలకు ఫిర్యాదు చేస్తాను.

### రాష్ట్రంలో శతశాతం అభివృద్ధి : అమర్‌నాథ్

**తుమ్మపాల:** వైసీపీ పాలనలో రాష్ట్రం శతశాతం అభివృద్ధి చెందిందని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖల మంత్రి గుడివాడ అమర్‌నాథ్ అన్నారు. శుక్రవారం తుమ్మపాలలో జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ..



తిమ్మాపురంలో మహిళతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే బాబూరావు

ఈనెల 20వ తేదీ వరకు ఈ కార్యక్రమం కొనసాగుతుందన్నారు. ఐదు అంశాలపై ప్రతి కుటుంబం నుంచి వివరాలు సేకరించనున్నట్టు చెప్పారు. అనంతరం మా నమ్మకం నువ్వే జగన్ పుస్తకాలను అందరికీ పంచిపెట్టారు. సోషల్ వెల్ఫేర్ గర్ల్స్ హాస్టల్‌లో ఐదు లక్షల రూపాయలతో ఏర్పాటుచేసిన ఆర్‌వో ప్లాంట్‌ను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ గొర్లి సూరిబాబు, జడ్పీ వైస్ చైర్‌పర్సన్ బీశెట్టి వరహా సత్యవతి, సర్పంచ్ తట్టా పెంటయ్యనాయుడు, ఎంపీటీసీ సభ్యులు పంచదార్ల కన్నారావు, వద్దాది భారతి, పన్నీరు వెంకటలక్ష్మి, వైసీపీ నేత దంతులూరి దిలీప్‌కుమార్, తదితరులు పాల్గొన్నారు.

### రాంబిల్లిలో..

మండలంలోని వెల్చూరులో జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమాన్ని శుక్రవారం ఎలమంచిలి ఎమ్మెల్యే రమణమూర్తిరాజు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన ఇంటింటికి వెళ్లి ప్రజల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం అందిస్తున్న పథకాలను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డీసీసీబీ మాజీ చైర్మన్ యు.సుకుమార్‌వర్మ, ఎలమంచిలి ఎంపీపీ బోదెపు గోవింద్, జడ్పీటీసీ సభ్యుడు డి.నాగరాజు, వైసీపీ నేతలు పి.కిశోర్, జి.శ్రీనుబాబు, డీఎస్ఎన్‌రాజు, కొవిరి రామకృష్ణ పాల్గొన్నారు.



తుమ్మపాలలో కరపత్రాలను అందజేస్తున్న మంత్రి అమర్‌నాథ్



తిమ్మాపురం గ్రామంలో మోహరించిన ప్రత్యేక పోలీస్ బలగాలు

### పరవాడలో..

మండలంలో జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమాన్ని శుక్రవారం వైసీపీ నేతలు ప్రారంభించారు. జడ్పీటీసీ సభ్యుడు పైలా సన్యాసిరాజు గృహసారథులు, వలంటీర్లతో కలిసి తానాంలో ఇంటింటికి వెళ్లి లబ్ధిదారులతో మాట్లాడారు. అలాగే పలు గ్రామాల్లో సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులు, గృహ సారథులు కలిసి గ్రామాల్లో లబ్ధిదారులతో మాట్లాడారు.

### అనకాపల్లి అర్బన్‌లో..

పట్టణంలోని 80వ వార్డులో వైసీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దాడి వీరభద్రరావు ఆదేశాల మేరకు వార్డు ఇన్‌చార్జి కొణతాల భాస్కరరావు ఆధ్వర్యంలో శుక్రవారం మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కార్పొరేటర్ కొణతాల నీలిమ పాల్గొని ఇంటింటికి వెళ్లి స్టిక్కర్లు అంటించి ప్రజలకు వైసీపీ ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను వివరిస్తూ, వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు కొణతాల మురళీకృష్ణ, సూరిశెట్టి గిరి, ఆళ్ల శంకర్, పెట్ల నాగేశ్వరరావు పాల్గొన్నారు.

### సబ్బవరంలో..

మండలంలోని గుల్లేపల్లి, మలునాయుడుపాలెం, ఆరిపాక, అంతకాపల్లి తదితర గ్రామాల్లో శుక్రవారం జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమాన్ని వైసీపీ నేతలు నిర్వహించారు.ఈ సందర్భంగా కరపత్రాలను ఇంటింటికీ పంపిణీ చేసి, సంక్షేమ పథకాల గురించి వివరించారు.

కార్యక్రమాల్లో ఎంపీపీ బోకం సూర్య కుమారి, జడ్పీవైస్ చైర్మన్ తుంపాల అప్పారావు, మాజీ ఎంపీపీ ముత్యాలనాయుడు, వైసీపీ నేతలు పొలిశెట్టి సురేష్‌రాజ్, వైస్ ఎంపీపీలు రూపీ లక్ష్మీరాణి, చొక్కాకుల గోవింద, పాల్గొన్నారు.

Date: 08/04/2023, Edition: ANAKAPALLI(ANAKAPALLI DISTRICT), Page: 8
Source : https://epaper.andhrajyothy.com

సాక్షి

# లోన్ యాప్‌లకు కళ్లెం

## వేధింపుల కట్టడికి గూగుల్ చర్యలు

- కేంద్ర హోం శాఖ మార్గదర్శకాలు మేరకు కొత్త విధానం
- వ్యక్తిగత సమాచారం కోరకూడదని లోన్ యాప్‌లకు ఆదేశం
- ఆర్‌బీఐ నిబంధనలను పాటించాల్సిందేనని స్పష్టీకరణ
- ఆ మేరకు సాఫ్ట్‌వేర్‌లో మార్పులు చేయాలని సూచన
- మే 31 నుంచి కొత్త విధానం అమలు

**సాక్షి, అమరావతి :** లోన్ యాప్ సంస్థల వేధింపులకు ఎట్టకేలకు కళ్లెం పడనుంది. భారీ వడ్డీలతో చెంపలేసిస్తూ, రుణ గ్రహీతల వ్యక్తిగత సమాచారాన్ని దుర్వినియోగం చేస్తూ వేధించే లోన్ యాప్ సంస్థల కట్టడికి గూగుల్ సిద్ధమవుతోంది. కేంద్ర హోం శాఖ ఆదేశాల మేరకు వ్యక్తుల వ్యక్తిగత సమాచారం లోన్ యాప్ సంస్థలకు అందుబాటులో లేకుండా మార్గదర్శకాలు రూపొందించింది. కొత్త విధానం మే 31 నుంచి అమలులోకి రానుంది.

**ఫొటోలు, వీడియోల మార్ఫింగులతో వేధింపులు**

చైనా కేంద్రంగా పనిచేస్తున్న లోన్ యాప్ సంస్థలు అత్యధిక వడ్డీలు, పారదర్శకతలేని విధానాలతో రుణ గ్రహీతలను వేధిస్తున్నాయి. ఎంతగా వాయిదాలు చెల్లిస్తున్నా వడ్డీ, అసలు కలిపి అప్పు కొండలా పెరుగుతుండే తప్ప తగ్గదు. వాయిదాల చెల్లింపులో జాప్యం చేస్తే రుణ గ్రహీతల మొబైల్ ఫోన్‌లోని వ్యక్తిగత సమాచారాన్ని తీసుకొని దుర్వినియోగం చేస్తున్నాయి. రుణం తీసుకున్న వ్యక్తులు, వారి కుటుంబ సభ్యుల ఫొటోలు, వీడియోలను



అసభ్యకరంగా మార్ఫింగ్ చేసి బంధువులు, మిత్రులకు వాట్సాప్ చేస్తూ వేధిస్తున్నాయి. ఈ అవమాన భారంతో దేశంలో పలువురు ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు. లోన్ యాప్‌ను గూగుల్ ప్లే స్టోర్ నుంచి డౌన్‌లోడ్ చేసుకోవాలంటే వ్యక్తుల ఫోన్లలోని వ్యక్తిగత సమాచారం అంతా ఆ యాప్ నిర్వాహకులకు అందుబాటులోకి తేవాలి. ఈమేరకు యాక్సెస్‌కు అనుమతిస్తేనే లోన్ యాప్ ఇన్‌స్టాల్ అవుతుంది. రుణం కావాలన్న ఆతృతలో వ్యక్తులు యాక్సెస్‌కు అనుమతిస్తున్నారు. దీన్నే ఆ సంస్థలు దుర్వినియోగం చేస్తూ వేధింపులకు పాల్పడుతున్నాయి. దాంతో రంగంలోకి దిగిన కేంద్ర హోం, ఆర్థిక శాఖలు లోన్‌యాప్ సంస్థలపై చర్యలకు ఉపక్రమించాయి. మనీలాండరింగ్‌కు, ఆర్థిక మోసాలకు పాల్పడుతున్న పలు లోన్ యాప్ కంపెనీలపై కేసులు పెట్టాయి. 2022లో 2 వేల కంపెనీలను కేంద్ర ప్రభుత్వం నిషేధించింది.

**వ్యక్తిగత సమాచారానికి యాక్సెస్ ఇవ్వొద్దని గూగుల్‌కు ఆదేశం**

వ్యక్తుల వ్యక్తిగత సమాచారం లోన్ యాప్ సంస్థలకు అందుబాటులో లేకుండా చేయడమే దీనికి పరిష్కారమని కేంద్ర హోం శాఖ భావించింది. వ్యక్తిగత సమాచారం కోరే లోన్ యాప్‌లకు ప్లే స్టోర్‌లో అవకాశం ఇవ్వొద్దని గూగుల్‌కు కొన్ని నెలల క్రితం ఆదేశాలు జారీ చేసింది. అందుకు విరుద్ధంగా వ్యవహరిస్తే ఆ యాప్ సంస్థలతో పాటు గూగుల్‌పైనా చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని తేల్చిచెప్పింది. దాంతో గూగుల్ దిగి వచ్చింది. వ్యక్తిగత సమాచారం లోన్‌యాప్‌లకు అందుబాటులో లేకుండా చేసేందుకు చర్యలు చేపడుతోంది.

**లోన్ యాప్ కంపెనీలకు గూగుల్ మార్గదర్శకాలు**

భారత్‌లో వ్యాపారం చేసే లోన్ యాప్ సంస్థలకు గూగుల్ తాజా మార్గదర్శకాలు జారీ చేసింది. ఆ యాప్‌లను డౌన్‌లోడ్ చేసుకునే వారి వ్యక్తిగత సమాచారాన్ని కోరకూడదని స్పష్టం చేసింది. ఈ మేరకు యాప్‌ల సాఫ్ట్‌వేర్‌లో మార్పులు చేయాలని చెప్పింది. భారత్‌లో నాన్ బ్యాంకింగ్ వ్యవహారాల్లో రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్‌బీఐ) మార్గదర్శకాలను పాటించాలని, ఈమేరకు డిక్లరేషన్ ఇచ్చే యాప్ సంస్థలనే గూగుల్ ఇండియా ప్లే స్టోర్‌లో అందుబాటులో ఉంచుతామని స్పష్టం చేసింది. కొత్త విధానం ప్రకారం లోన్ యాప్‌లను మాడిఫై చేసి ఈ ఏడాది మే 31లోగా అప్‌లోడ్ చేయాలని చెప్పింది. వాటినే ప్లే స్టోర్‌లో అందుబాటులో ఉంటాయని తెలిపింది. దీంతో దేశంలో లోన్ యాప్‌ల వేధింపులకు కళ్లెం పడుతుందని పరిశీలకులు భావిస్తున్నారు.

## ఫేస్‌బుక్ పరిచయం.. రూ.కోటి వరకు ఖర్చు

- నిశ్చితార్థం తరువాత పెళ్లికి నిరాకరించిన యువతి

**చిత్తూరు అర్బన్:** ఫేస్‌బుక్‌లో పరిచయమైన యువతిని పెళ్లి చేసుకోవడానికి సిద్ధపడిన ఓ యువకుడు రూ.కోటి వరకు ఖర్చు చేసి ఆ తరువాత చేతులు కాల్చుకున్నాడు. పోలీసులను ఆశ్రయించగా యువతిపై చిత్తూరు వన్‌టౌన్ పోలీసులు శుక్రవారం కేసు నమోదు చేశారు. సీఐ నరసింహారాజు కథనం మేరకు..చిత్తూరులోని బీవీ రెడ్డి కాలనీకి చెందిన రవిబాబు స్వీట్స్ షాప్ నడుపుతున్నాడు. అతని కుమారుడు వైష్ణవ్ (28)కు ఏడాది క్రితం ఫేస్‌బుక్‌లో ఓ యువతి పరిచయమైంది. కులాలు వేరైనా పెద్దల అనుమతితో గతేడాది నవంబర్‌లో నిశ్చితార్థం జరిగింది. ఈ ఏడాది మార్చి 10న పెళ్లి జరగాల్సి ఉంది. ఈ నేపథ్యంలో వివాహ అవసరాల కోసం యువతిపై వైష్ణవ్ రూ.28 లక్షలు ఖర్చు చేశాడు. నిశ్చితార్థం సమయంలో రూ.15 లక్షల విలువ చేసే బంగారు ఆభరణాలు, రూ.2 లక్షల విలువైన డైమండ్ రింగ్, రూ.10 లక్షల వరకు వైష్ణవ్ ఖర్చు పెట్టాడు. పెళ్లి తరువాత చిత్తూరులో విందు, ఇతర పనులకు రూ.30 లక్షల వరకు ఖర్చు చేశాడు. ఈ ఏడాది ఫిబ్రవరి 8న హైదరాబాద్‌లో ఉంటున్న యువతి ఫోన్ చేసి రూ.7 లక్షలు అడగడంతో రూ.5 లక్షలు తీసుకుని వైష్ణవ్ అక్కడకు వెళ్లాడు. మిగిలిన రూ.2 లక్షలు తీసుకురమ్మని తన తండ్రికి వైష్ణవ్ చెప్పాడు. తండ్రీకొడుకులు యువతి దగ్గరకు వెళ్లగా..పెళ్లి చేసుకోవడం కుదరదని, తమ హోదాకు సరితూగరంటూ యువతి బంధువులు చెప్పగా వారు వెనుదిరిగి చిత్తూరు పోలీసులకు ఫిర్యాదు చేశారు. కాగా, సంగీత్ ఫంక్షన్‌లో యువతిపై మద్యం మత్తులో వైష్ణవ్ దాడి చేశాడని పేర్కొంటూ వైష్ణవ్, అతడి కుటుంబీకులు, స్నేహితులపై యువతి హైదరాబాద్‌లోని జూబ్లీహిల్స్ పోలీసులకు ఫిర్యాదు చేయడంతో అక్కడ పోలీసులు కేసు నమోదు చేశారు.

Date: 08/04/2023, Edition: Visakhapatnam(Visakhapatnam Main), Page: 5
Source : https://epaper.sakshi.com/

సాక్షి

# కరోనాతో జాగ్రత్త

## నిర్ధారణ పరీక్షలు, వ్యాక్సినేషన్ వేగవంతం చేయాలి

- నియంత్రణ చర్యలపై ప్రజల్లో అవగాహన పెంచాలి
- కేంద్ర ఆరోగ్య శాఖ మంత్రి మన్‌సుఖ్ మాండవీయ
- రాష్ట్రాల ఆరోగ్య శాఖ మంత్రులతో సమీక్ష

న్యూఢిల్లీ: దేశవ్యాప్తంగా కోవిడ్-19 మహమ్మారి వ్యాప్తి మళ్లీ వేగంగా పెరిగిపోతుండడంతో కేంద్ర ప్రభుత్వం రంగంలోకి దిగింది. కేంద్ర ఆరోగ్య శాఖ మంత్రి మన్‌సుఖ్ మాండవీయ శుక్రవారం రాష్ట్రాల ఆరోగ్య శాఖ మంత్రులు, ముఖ్య కార్యదర్శులు, అదనపు ముఖ్య కార్యదర్శులతో వర్చువల్‌గా సమావేశమయ్యారు. తాజా పరిస్థితిపై సమీక్ష నిర్వహించారు. రాష్ట్రాలన్నీ అప్రమత్తంగా వ్యవహరించాలని, కోవిడ్-19 మేనేజ్‌మెంట్ కోసం సన్నద్ధం కావాలని సూచించారు. కరోనా లక్షణాలు ఎక్కడ అధికంగా వ్యాప్తిలో ఉన్నాయో ఎప్పటికప్పుడు గుర్తించాలని చెప్పారు. ఎమర్జెన్సీ హాట్‌స్పాట్లలో నివారణ చర్యలు చేపట్టాలన్నారు. కరోనా నిర్ధారణ పరీక్షలతోపాటు వ్యాక్సినేషన్ వేగవంతం చేయాలని పేర్కొన్నారు. ఆసుపత్రుల్లో మౌలిక సదుపాయాలను సిద్ధం చేసుకోవాలని తెలిపారు. నిర్ధారణ పరీక్షల్లో పాజిటివ్‌గా తేలిన నమూనాల జీనోమ్ సీక్వెన్సింగ్‌ను పెంచాలని కోరారు. కోవిడ్-19 వ్యాప్తి, నియంత్రణ చర్యలపై ప్రజల్లో అవగాహన పెంపొందించాలని సూచించారు. ప్రజా చైతన్యం ద్వారానే వైరస్ నియంత్రణ సాధ్యమవుతుందని అభిప్రాయపడ్డారు.

### కేంద్రం, రాష్ట్రాలు కలిసి పని చేయాలి

గతంలో కరోనా వ్యాప్తి ఉధృతంగా ఉన్న సమయంలో కేంద్రం, రాష్ట్రాలు కలిసికట్టుగా పనిచేశాయని, చక్కని ఫలితాలు సాధించాయని మాండవీయ గుర్తుచేశారు. ఇప్పుడు కూడా అదే తరహాలో సమన్వయంతో పనిచేయాలన్నారు. పరస్పరం సహకరించుకోవాల్సిన అవసరం ఉందని చెప్పారు. ఆరోగ్య శాఖ సన్నద్ధతపై ఈ నెల 8, 9న జిల్లాల అధికారులతో సమీక్ష నిర్వహించాలని రాష్ట్రాల ఆరోగ్య శాఖ మంత్రులకు పిలుపునిచ్చారు. 10, 11న ఆసుపత్రుల్లో మౌలిక సదుపాయాలపై మాక్‌డ్రిల్స్ నిర్వహించాలన్నారు. కొత్త వేరియంట్లతో సంబంధం లేకుండా వైరస్ నియంత్రణకు ఐదు అంచెల వ్యూహాన్ని అమలు చేయాలని వివరించారు. టెస్ట్-ట్రాక్-ట్రీట్-వ్యాక్సినేట్‌తో పాటు కోవిడ్-19 నియంత్రణ చర్యల పటిష్ట అమలుతో సత్ఫలితాలు లభిస్తాయని వెల్లడించారు. అర్హులైన వారందరికీ కరోనా టీకాలు ఇవ్వాలన్నారు. ముఖ్యంగా వృద్ధులు, అనారోగ్యంతో బాధపడేవారిపై ప్రత్యేకంగా శ్రద్ధ పెట్టాలని సూచించారు. కోవిడ్-19 బాధితులకు ఆసుపత్రుల్లో సరిపడా పడకలు సిద్ధంగా ఉండేలా, ఔషధాలు లభ్యమయ్యేలా రాష్ట్ర ప్రభుత్వాలు చర్యలు తీసుకోవాలని చెప్పారు. సమీక్షా సమావేశంలో పుదుచ్చేరి సీఎం ఎన్.రంగస్వామి, తెలంగాణ ఆరోగ్య శాఖ మంత్రి టి.హరీశ్‌రావుతోపాటు వివిధ రాష్ట్రాల ఆరోగ్య మంత్రులు పాల్గొన్నారు.




### 6 వేల మార్కు దాటిన కోవిడ్ కేసులు

దేశంలో కరోనా కేసులు మళ్లీ క్రమంగా పెరుగుతున్నాయి. తాజాగా శుక్రవారం 203 రోజుల తర్వాత 24 గంటల వ్యవధిలో కొత్తగా 6,050 కేసులు నమోదయ్యాయి. అదే సమయంలో యాక్టివ్ కేసులు 28,303కు చేరుకున్నట్లు శుక్రవారం కేంద్ర ఆరోగ్యశాఖ తెలిపింది. గత ఏడాది సెప్టెంబర్ 16న 6,298 కేసులు వెలుగులోకి వచ్చినట్లు పేర్కొంది. మొత్తం కేసులు 4.47 కోట్లకు చేరాయి. దీంతోపాటు, మరో 14 మరణాలు నమోదు కావడంతో మొత్తం మరణాలు 5,30,943కు చేరాయి. రోజువారీ పాజిటివిటీ రేట్ 3.39%కాగా, మొత్తం కేసుల్లో యాక్టివ్ కేసులు 0.06%గా ఉంది.

### ప్రతి 10 లక్షల జనాభాకు 100 టెస్టులు

ఎక్స్‌బీబీ.1.5తోపాటు బీక్యూ.1, బీఏ.2.75, సీహెచ్.1.1, ఎక్స్‌బీబీ, ఎక్స్‌బీఎఫ్, ఎక్స్‌బీబీ.1.16 వేరియంట్లు ప్రపంచ ఆరోగ్య సంస్థ(డబ్ల్యూహెచ్‌ఓ) నిశితంగా పరిశీలిస్తోందని కేంద్ర ఆరోగ్య శాఖ ఒక ప్రకటనలో తెలియజేసింది. ఒమిక్రాన్, దాని ఉప వేరియంట్ల వ్యాప్తి అధికంగా ఉందని వెల్లడించింది. ఇతర వేరియంట్ల ప్రభావం బాగా తగ్గిందని పేర్కొంది. ఎక్స్‌బీబీ.1.16 అనే వేరియంట్ వ్యాప్తి ఫిబ్రవరిలో 21.6 శాతం ఉండగా, మార్చిలో 35.8 శాతానికి చేరిందని వివరించింది. అయితే, వైరస్ వ్యాప్తి పెరిగినప్పటికీ ఆసుపత్రుల్లో చేరికలు, మరణాలు పెద్దగా నమోదు కాలేదని స్పష్టం చేసింది. దేశంలో ప్రతి 10 లక్షల జనాభాకు నిత్యం సగటున 100 కరోనా నిర్ధారణ పరీక్షలు జరుగుతున్నట్లు కేంద్ర ఆరోగ్య శాఖ తెలియజేసింది. నిర్ధారణ పరీక్షల సంఖ్య పెంచాలని కోరింది. కేరళ, మహారాష్ట్ర, ఢిల్లీ, కర్ణాటక, హిమాచల్‌ప్రదేశ్, తమిళనాడు, హరియాణాలో కరోనా వైరస్ వ్యాప్తి అధికంగా ఉన్నట్లు పేర్కొంది.

సాక్షి

# పోలీసుల అదుపులో 'సంకల్ప సిద్ధి' కీలక నిందితుడు

- డిపాజిట్ నగదుకు ఆర్నెల్లలో రెట్టింపు నగదు ఇస్తామని మోసం
- కేసు దర్యాప్తు వేగవంతం చేసిన పోలీసులు



మేనేజింగ్ డైరెక్టర్ కిరణ్

సాక్షి ప్రతినిధి, విజయవాడ: రాష్ట్రంలో సంచలనం సృష్టించిన 'సంకల్ప సిద్ధి' కేసులో కీలక నిందితుడు కిరణ్‌ను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. సంకల్ప సిద్ధి ఈ కార్ట్ ప్రైవేట్ లిమిటెడ్ పేరుతో విజయవాడ దుర్గాపురంలో కార్యాలయం ఏర్పాటు చేసి ప్రజల నుంచి డిపాజిట్లు సేకరించిన విషయం తెలిసిందే. డిపాజిట్ నగదుకు ఆర్నెల్లలో రెట్టింపు నగదు ఇస్తామని ప్రజలను నమ్మించి మోసం చేసిన వైనం నాలుగు నెలల కిందట వెలుగు చూసింది. ఆంధ్ర, తెలంగాణ, తమిళనాడు, కర్ణాటక రాష్ట్రాల్లో సంకల్ప సిద్ధి బాధితులున్నారు. అనుమతులు లేకుండా మనీ లాండరింగ్‌కు పాల్పడిన నేపథ్యంలో నిర్వాహకులపై ఎన్టీఆర్ జిల్లా పోలీసులు కేసు నమోదు చేశారు. అప్పట్లోనే పలువురు నిందితులను పోలీసులు అరెస్ట్ చేసి కొంత నగదును రికవరీ చేశారు. అయితే అప్పట్లో పోలీసుల కళ్లు గప్పి తప్పించుకు తిరుగుతున్న సంకల్ప సిద్ధి మేనేజింగ్ డైరెక్టర్ కిరణ్‌ను తాజాగా పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. కర్ణాటక రాష్ట్రంలోని ఓ గ్రామంలో ఉన్నాడన్న సమాచారంతో రెండు రోజుల కిందట విజయవాడ టాస్క్‌ఫోర్స్ పోలీసులు అక్కడకు చేరుకున్నారు. అతని కదలికలను పసిగట్టి అదుపులోకి తీసుకుని విజయవాడకు తీసుకొచ్చి విచారిస్తున్నారు. కిరణ్ అరెస్ట్‌తో ఈ కేసు ఓ కొలిక్కి వచ్చే అవకాశం ఉంది. కిరణ్ పట్టుబడటంతో పోలీసులు కేసుకు సంబంధించి దర్యాప్తును మరింత వేగవంతం చేశారు.

సాక్షి

# ఇదీ చంద్రబాబు గంజాయి నీతి

## ఓ కేసులో నిందితురాలిపై సస్పెన్షన్ ఎత్తివేత

సాక్షి, అమరావతి : రాష్ట్ర రాజకీయాల్లో టీడీపీ ఓ గంజాయి మొక్కని.. ద్వంద్వ నీతికి తాను నిలువెత్తు నిదర్శనమని చంద్రబాబు మరోసారి నిరూపించారు. గంజాయి స్మగ్లర్లకు టీడీపీ అండగా ఉంటుందని కూడా చేతల్లో చూపించారు. ఇందుకు సంబంధించిన ఓ కేసులో కీలక నిందితురాలిగా ఉన్న.. పార్టీ నుంచి సస్పెన్షన్‌కు గురైన నరసరావుపేటకు చెందిన మానుకొండ జాహ్నవికి పార్టీలోకి తిరిగి ఎర్ర తివాచి పరిచారు. తద్వారా గంజాయి స్మగ్లర్లకు టీడీపీ అడ్డా అని నిరూపించారు. చంద్రబాబు సీఎంగా ఉన్న కాలంలో నర్సీపట్నం కేంద్రంగా అప్పటి మంత్రి అయ్యన్నపాత్రుడు అనుచర వర్గమే రాష్ట్రంలో గంజాయి స్మగ్లింగ్‌ను యథేచ్ఛగా నిర్వహించింది. అధికారం కోల్పోగానే వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంపై ఈ విషయంలో దుష్ప్రచారం చేసేందుకు పడరాని పాట్లు పడుతున్నారు. మరోవైపు.. చంద్రబాబు తీరు మాత్రం ఇందుకు భిన్నంగా ఉంది. ఎందుకంటే.. 2013లో గంజాయి స్మగ్లింగ్ ముఠాపై అప్పటి హైదరాబాద్ పోలీసులు దాడిచేసి కేసు నమోదు చేశారు. ఆ కేసులో నిందితురాలిగా ఉన్న జాహ్నవిని తెలంగాణ పోలీసులు 2022 మేలో అరెస్టుచేశారు. దాంతో టీడీపీ బండారం బట్టబయలైంది. ఈ విషయాన్ని కప్పిపుచ్చేందుకు చంద్రబాబు ఆమెను పార్టీ నుంచి సస్పెండ్ చేస్తున్నట్లు అప్పట్లో ప్రకటించారు. తుదితీర్పు వచ్చేవరకు ఈ సస్పెన్షన్ అమలులో ఉంటుందని కూడా చెప్పారు. కానీ, జాహ్నవి మాత్రం టీడీపీలో క్రియాశీలంగానే కొనసాగుతోంది. అలాగే, ఆమెపై ఉన్న సస్పెన్షన్‌ను తొలగించాలని చంద్రబాబు తాజాగా నిర్ణయించారు. దీంతో జాహ్నవిపై ఉన్న సస్పెన్షన్‌ను తొలగిస్తున్నట్లు టీడీపీ ఏపీ శాఖ అధ్యక్షుడు కింజరాపు అచ్చెన్నాయుడు ఓ ప్రకటనలో తెలిపారు. కానీ, ఆమెపై ఉన్న స్మగ్లింగ్ కేసు ఇంకా కొనసాగుతూనే ఉంది. అయినప్పటికీ పార్టీలో ఆమెపై సస్పెన్షన్‌ను తొలగించి టీడీపీలోకి ఆమెను తిరిగి ఆహ్వానించడం ద్వారా చంద్రబాబు తన నైజాన్ని మరోసారి చాటుకున్నారు.

Date: 08/04/2023, Edition: Visakhapatnam (Visakhapatnam Main), Page: 12
Source : https://epaper.sakshi.com/

సాక్షి

# గంజాయి రాష్ట్రంగా ఏపీ

## టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్



మామ బాలకృష్ణతో కలిసి పాదయాత్ర చేస్తున్న నారా లోకేశ్

శింగనమల/ గార్లదిన్నె: ఆంధ్రప్రదేశ్ గంజాయి రాష్ట్రంగా మారిందని టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ చెప్పారు. వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సీఎం అయిన తరువాత ఇంట్లోని పిల్లలకు కూడా గంజాయి అలవాటు చేశారని, చంద్రగిరి నియోజకవర్గంలో తాను కళ్లారా చూశానని ఆరోపించారు. శుక్రవారం ఆయన అనంతపురం జిల్లా శింగనమల నియోజకవర్గం గార్లదిన్నె మండలంలో పాదయాత్ర చేశారు. శింగనమల క్రాస్‌లో జరగిన సభలో మాట్లాడారు. జగన్‌కు రాజారెడ్డి రాజ్యాంగం అయితే, తనకు అంబేడ్కర్ రాజ్యాంగం ఉందని చెప్పారు. సాగనిస్తే పాదయాత్ర , అడ్డుకుంటే దండయాత్ర చేస్తానన్నారు. 'నీవే మా భవిష్యత్తు' అంటూ స్టిక్కర్లు అతికించేందుకు వస్తున్న వలంటీర్లకు బంధువులే జగన్‌ను నమ్మడంలేదని, తామెలా నమ్ముతామని చెప్పాలని ప్రజలకు సూచించారు. జగన్‌కు చెబుదాం కార్యక్రమంలో ప్రత్యేక హోదా గురించి చెబుదామా, విశాఖ ఉక్కు ప్రైవేటీకరణ గురించి చెబుదామా, కడప స్టీల్ ప్లాంట్ గురించి చెబుదామా అని అన్నారు. శింగనమలలో వైఎస్సార్‌సీపీ నాయకులు అవినీతి, అక్రమాలు చేస్తున్నారని ఆరోపించారు. ఈ పాదయాత్రలో లోకేశ్ మామ, హిందూపురం ఎమ్మెల్యే బాలకృష్ణ కూడా పాల్గొన్నారు.

Date: 08/04/2023, Edition: Visakhapatnam (Visakhapatnam Main), Page: 12
Source : https://epaper.sakshi.com/

సాక్షి

## నేడు విశాఖకు బీఆర్ఎస్ రాష్ట్ర అధ్యక్షుడు

సాక్షి, విశాఖపట్నం : భారత రాష్ట్ర సమితి (బీఆర్ఎస్) రాష్ట్ర అధ్యక్షుడు తోట చంద్రశేఖర్ మూడు రోజుల పాటు విశాఖలో పర్యటించనున్నారు. శనివారం మధ్యాహ్నం విశాఖపట్నం చేరుకోనున్న తోట ఎయిర్‌పోర్టు నుంచి వీఎంఆర్‌డీఏ చిల్డ్రన్ థియేటర్ వరకూ పార్టీ శ్రేణులతో ర్యాలీగా వెళ్లనున్నారు. అనంతరం అక్కడ ఆత్మీయ సమావేశం నిర్వహించనున్నారు. 9వ తేదీ ఉదయం ఉత్తరాంధ్ర నాయకులతో భేటీ అయి పార్టీ భవిష్యత్తు కార్యచరణపై చర్చించనున్నారు. అనంతరం రాజమండ్రి వెళతారు. అక్కడ వంగవీటి రంగా విగ్రహావిష్కరణ కార్యక్రమంలో పాల్గొననున్నారు. తిరిగి విశాఖ చేరుకుంటారు. 10వ తేదీన ఆర్కే బీచ్ నుంచి స్టీల్‌ప్లాంట్ వరకూ ర్యాలీ నిర్వహించనున్నారు. స్టీల్‌ప్లాంట్ మెయిన్ గేట్ వద్ద ఉక్కు ఉద్యోగులు, కార్మికులతో సమావేశంలో పాల్గొంటారని బీఆర్ఎస్ వర్గాలు వెల్లడించాయి.

Date: 08/04/2023, Edition: Anakapalle (Anakapalle District), Page: 9
Source : https://epaper.sakshi.com/

ఈనాడు
epaper.eenadu.net

## అల్లూరి జిల్లాలో ల్యాండ్‌మైన్ వెలికితీత?

పాడేరు, న్యూస్‌టుడే: అల్లూరి సీతారామరాజు జిల్లా జి.మాడుగుల మండలంలోని నుర్మతి, బీరం పంచాయతీల మధ్యలో గుదలంవీధి గ్రామం వద్ద మావోయిస్టులు అమర్చిన ల్యాండ్‌మైన్ వెలికి తీసినట్లు సమాచారం. శుక్రవారం ఉదయమే దీనికి సంబంధించిన సమాచారం అందడంతో బాంబ్ నిర్వీర్య బృందాలు, పోలీసులు గుదలంవీధి ప్రాంతానికి చేరుకున్నట్లు తెలిసింది. సుమారు నాలుగు గంటల వరకు వాహనాలు ఆ మార్గంలో అనుమతించలేదు. ఆర్టీసీ బస్సు సైతం గుదలంవీధిలోనే నిలిచిపోయింది. పలు వాహనాలు మరో మార్గంగుండా వెళ్లాయి. మావోయిస్టులు పెట్టిన ల్యాండ్‌మైన్ వెలికితీసినట్లు విశ్వసనీయ సమాచారం. పోలీసు అధికారులు దీనిని ఇంకా ధ్రువీకరించాల్సి ఉంది.

Date : 08/04/2023 EditionName : ANDHRA PRADESH ( VISAKHAPATNAM ) PageNo :

epaper.eenadu.net

# వాకపల్లి కేసును ప్రభుత్వమే నీరుగార్చింది

- కోర్టు తీర్పు ఆదివాసీ మహిళల నైతిక విజయం
- మహిళా చేతన కార్యదర్శి కత్తి పద్మ



మాట్లాడుతున్న కత్తి పద్మ, చిత్రంలో మహిళా, మానవహక్కుల సంఘాల సభ్యులు

విశాఖపట్నం (డాబాగార్డెన్స్), జి.మాడుగుల, న్యూస్‌టుడే: వాకపల్లి కేసులో విశాఖ కోర్టు తీర్పు హర్షణీయమని మహిళాచేతన కార్యదర్శి కె.పద్మ అన్నారు. శుక్రవారం విశాఖలో ఆమె విలేకర్లతో మాట్లాడారు. 'కూంబింగ్‌లో భాగంగా 21 మంది గ్రేహౌండ్స్ బృందం 2007 ఆగస్టు 20న వాకపల్లికి వెళ్లింది. వారు తమపై లైంగికదాడులకు పాల్పడ్డారని 11 మంది ఆదివాసీ మహిళలు ఆరోజే పోలీసులకు ఫిర్యాదుచేశారు. వీరంతా పీవీటీజీ (పర్టిక్యులర్లీ వల్నబరల్ ట్రైబల్ గ్రూప్) ఆదివాసులు. వీరికి 'కుయి' భాష తప్ప వేరే భాషలు తెలియవు. బాధిత మహిళలు నాటినుంచి హైకోర్టు, సుప్రీంకోర్టుల్లో న్యాయపోరాటం చేశారు. మావోయిస్టులు ఆదివాసీ మహిళలతో అబద్ధాలు చెప్పిస్తున్నారని పోలీసులు తప్పుదోవ పట్టించారు. బాధిత మహిళలు గ్రామాలకు తిరిగి వెళ్లినప్పుడు భర్తలు వారిని నిరాకరించారు. అప్పటి ఏఎస్పీ.. బాధితులకు డబ్బులివ్వాలని చూశారు. అప్పటి పాడేరు ఎమ్మెల్యే రామారావు బాధితులకు అండగా నిలిచారు. మానవహక్కుల నేత బాలగోపాల్ హైకోర్టులో పిటిషన్ వేయగా, కొట్టేశారు. సుప్రీంకోర్టుకు వెళ్లగా ఆరునెలల్లో దర్యాప్తు పూర్తిచేయాలని ఆదేశించింది. అప్పటి సీఎం వైఎస్ రాజశేఖరరెడ్డి, హోంమంత్రి జానారెడ్డి ఆదివాసీ మహిళలవి తప్పుడు ఫిర్యాదులని చెప్పడంతో అధికారులు, వైద్యులు కేసును నీరుగార్చారు.

## నాలుగేళ్లపాటు కొనసాగిన విచారణ

2018లో విశాఖలో మొదలైన న్యాయవిచారణ నాలుగేళ్లు కొనసాగింది. చివరికి గురువారం తీర్పు వచ్చింది. దర్యాప్తు నిష్పక్షపాతంగా జరగకపోవడంతో పోలీసులపై కేసు కొట్టేస్తున్నట్లు జడ్జి తీర్పు చెప్పారు. బాధిత మహిళలకు నష్టపరిహారం చెల్లించాలని ఆదేశించడం ద్వారా వారి వాంగ్మూలాలను కోర్టు నమ్మిందని స్పష్టమవుతోంది.

## క్రాస్ ఎగ్జామినేషన్ పేరిట అవమానాలు

పోలీసులు సాక్ష్యాధారాలను మాయం చేశారు. వైద్య ఆధారాలనూ నీరుగార్చారు. దర్యాప్తు అధికారుల్లో చిత్తశుద్ధి లోపించడం వల్లే కేసు కొట్టేయాల్సి వచ్చిందని కోర్టు చెప్పడం విజయంగా భావిస్తున్నాం. నిరక్షరాస్యులు, ఆదివాసీ మహిళలు ధైర్యంగా వచ్చి సాక్ష్యం చెప్పారు. తమకు తెలియని భాషలో క్రాస్ ఎగ్జామినేషన్ పేరిట జరిగిన అవమానాలను భరించారు. ఇది వారి నైతికవిజయం' అని కత్తి పద్మ పేర్కొన్నారు. అఖిలభారత ప్రజాతంత్ర, చైతన్య, ప్రగతిశీల మహిళాసంఘాలు, మానవహక్కుల వేదిక సభ్యులు లలిత, వెంకటలక్ష్మి, బాలనాగమ్మ, వీఎస్ కృష్ణ, వరలక్ష్మి, సత్యవతి, బేగం తదితరులు పాల్గొన్నారు.

## తీర్పును స్వాగతిస్తున్నాం: బాధిత మహిళలు

తీర్పును స్వాగతిస్తున్నామని బాధిత మహిళలు పేర్కొన్నారు. శుక్రవారం 'ఈటీవీ, న్యూస్‌టుడే'తో వారు వాకపల్లిలో మాట్లాడారు. సక్రమంగా దర్యాప్తుచేయని అధికారులను శిక్షించాలన్నారు. ఈ తీర్పుతో కొంత ఊరట కలిగిందన్నారు. సరైన రీతిలో దర్యాప్తు జరిగితే నిందితులకు శిక్ష పడేదన్నారు. చదువులేని నిరుపేదలైన తాము.. ఇలాంటి తీర్పు వస్తుందని ఊహించలేదన్నారు.

## రామారావుదొర వాకపల్లి పర్యటన

ఆదివాసీ ఐక్య పోరాటసమితి కన్వీనర్ రామారావుదొర శుక్రవారం వాకపల్లిలో పర్యటించి, బాధిత మహిళలతో మాట్లాడారు. కోర్టుతీర్పు వివరాలను వారికి, కుటుంబసభ్యులకు తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ బాధితులకు బాసటగా నిలిచిన పలువురిపై అప్పట్లో పోలీసులు కేసులు పెట్టారన్నారు. విచారణ అధికారులు సాక్ష్యాధారాలను సమర్పించకపోవడంతోనే పోలీసులను నిర్దోషులుగా ప్రకటిస్తున్నట్లు న్యాయస్థానమే చెప్పిందన్నారు. సరైన రీతిలో విచారణ జరిగితే నిందితులకు శిక్ష పడేదన్నారు.

Date : 08/04/2023 EditionName : ANDHRA

epaper.eenadu.net

# వాకపల్లి బాధితులకు పరిహారం ఇవ్వాలి

బహుజన ఐకాస అధ్యక్షుడు పోతుల బాలకోటయ్య



విజయవాడ, న్యూస్‌టుడే: ఉమ్మడి విశాఖ జిల్లాలోని వాకపల్లిలో 16 ఏళ్ల కిందట గిరిజన మహిళలపై జరిగిన దారుణ అత్యాచార ఘటనలో బాధిత కుటుంబాలకు రూ.కోటి పరిహారం ఇవ్వాలని అమరావతి బహుజన ఐకాస అధ్యక్షుడు పోతుల బాలకోటయ్య డిమాండ్ చేశారు. శుక్రవారం విజయవాడలో ఆయన విలేకరులతో మాట్లాడారు. దర్యాప్తు అధికారుల ఘోర వైఫల్యం కారణంగా కోర్టులో కేసు వీగిపోయి పోలీసులు నిర్దోషులుగా బయటపడటం విచారకరమన్నారు. తన తండ్రి వైఎస్ హయాంలో జరిగిన ఈ సంఘటనలో బాధితులను సీఎం జగన్ అన్ని విధాలా ఆదుకోవాలని కోరారు. రాష్ట్రంలో నాలుగేళ్లుగా ఎస్సీ, ఎస్టీలపై జరుగుతున్న దాడులు, అత్యాచారాల ఘటనల్లో దర్యాప్తు సంస్థలు ప్రభుత్వం వైపు మొగ్గు చూపి ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేస్తున్నాయని ఆరోపించారు. ఇప్పటివరకు ఇలాంటివి 1500 ఘటనలు జరిగాయని, రాష్ట్రంలో ఐపీసీ కోడ్ వైసీపీ కోడ్‌గా మారిందని విమర్శించారు.

## నిందితులకు శిక్ష పడకపోవడం విషాదం : సీపీఎం

వాకపల్లిలో గిరిజన మహిళలపై లైంగిక దాడి ఘటనలో నిందితులకు శిక్ష పడకపోవడం విషాద ఘటనగా సీపీఎం రాష్ట్ర కమిటీ భావిస్తుందని ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

- వాకపల్లి కేసులో దర్యాప్తును సక్రమంగా జరపని అధికారులపై తగిన చర్యలు తీసుకోవాలని ఐద్వా రాష్ట్ర కార్యదర్శి డి.రమాదేవి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

Date : 08/04/2023 EditionName : ANDHRA PRADESH( VISAKHAPATNAM ) PageNo :

ఈనాడు
epaper.eenadu.net

# ఒకటో తేదీన జీతాలివ్వాల్సిన బాధ్యత ప్రభుత్వానికి లేదా?

- ఏపీ ఐకాస అమరావతి ఛైర్మన్, ప్రధాన కార్యదర్శులు బొప్పరాజు, పలిశెట్టి

**ఈనాడు, అమరావతి:** ఉద్యోగులకు ఒకటో తేదీన జీతాలు ఇవ్వాల్సిన బాధ్యత, కనీసం ఎందుకు సకాలంలో ఇవ్వలేకపోతున్నారో చెప్పాల్సిన అవసరం ప్రభుత్వానికి లేదా అని ఏపీ ఐకాస అమరావతి ఛైర్మన్, ప్రధాన కార్యదర్శులు బొప్పరాజు వెంకటేశ్వర్లు, పలిశెట్టి దామోదరరావు ప్రశ్నించారు. ఉద్యోగులు రుణ యాప్‌ల ద్వారా అప్పులు తీసుకొని వేధింపులతో ఆత్మహత్యలు చేసుకునే దుస్థితి వచ్చిందని విమర్శించారు. క్యాంపు కార్యాలయంలో శుక్రవారం ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి (సీఎస్) జవహర్‌రెడ్డిని కలిసి ఉద్యమ కార్యాచరణ నోటీసును అందించారు. అనంతరం వారు మీడియాతో మాట్లాడుతూ.. 'ఉద్యోగుల సమస్యలపై ప్రభుత్వం నిర్లక్ష్యం వహించడం వల్లే ఉద్యమం చేయాల్సి వస్తోంది. దీనికి ప్రభుత్వమే బాధ్యత వహించాలి. ఉద్యోగులకు నాలుగు డీఏ బకాయిలున్నాయి. అవి ఎప్పుడిస్తారో కూడా చెప్పడం లేదు. పక్కనున్న తెలంగాణలో ఒక్క డీఏ కూడా పెండింగ్‌లో లేదు. ఇక్కడ ఆర్థికంగా బాగుందంటున్నారు.. కానీ పీఆర్సీ అమలు చేయడం లేదు. గతంలో జీతం పెరిగితే సంతోషించే వాళ్లం. ఇప్పుడు జీతం పడితే ఆనందపడాల్సి వస్తోంది.



జేబులకు నల్ల రిబ్బన్లతో సీఎస్ జవహర్‌రెడ్డిని కలిసి వస్తున్న ఏపీ జేఏసీ అమరావతి అధ్యక్షుడు బొప్పరాజు వెంకటేశ్వర్లు, ఉద్యోగ సంఘం నేతలు

ఉద్యమం మొదలుపెట్టాక ఇప్పటికే ప్రభుత్వం రెండు పర్యాయాలు చర్చలు జరిపినా ఉద్యోగులకు చెల్లించాల్సిన నాలుగు డీఏలు, పీఆర్సీ బకాయిలు ఎంత చెల్లించాలి, ఎంత చెల్లించారనేదానిపై స్పష్టత ఇవ్వలేదు. అందుకే మలిదశ ఉద్యమానికి వెళ్లాల్సి వస్తోంది. మలిదశ ఉద్యమంలో ఉద్యోగులంతా సంఘాలతో సంబంధం లేకుండా పాల్గొనాలి. ఉద్యోగులు చేసే పోరాటంలో కలిసి రావాలని ఏపీ ఎన్జీవో ఐకాసను కోరాం. శనివారం నుంచి నల్ల బ్యాడ్జీలతో నిరసనలు తెలపాలని ఉద్యోగులను కోరుతున్నాం. మా సమస్యల పరిష్కారంపై ప్రభుత్వం హామీ ఇస్తే తప్ప ఉద్యమాన్ని విరమించేది లేదు' అని చెప్పారు.

Date : 08/04/202
( VISAKHAPATNAM

ఈనాడు
epaper.eenadu.net

# మధ్యప్రదేశ్‌లోని పోలీస్‌స్టేషన్‌పై దాడి

- బందిపోటు దొంగ సహా ముగ్గురిని విడిపించుకుపోయిన మూక

**బుర్హాన్‌పుర్:** మధ్యప్రదేశ్‌లోని బుర్హాన్‌పుర్ జిల్లాలోని పోలీసు స్టేషన్‌పై 60 మందికిపైగా దుండగులు దాడి చేశారు. స్టేషన్‌లోని కటకటాల్లో ఉన్న బందిపోటు దొంగ సహా ముగ్గురు నిందితులను విడిపించుకుపోయినట్లు ఓ అధికారి తెలిపారు. శుక్రవారం తెల్లవారుజామున మూడు గంటల సమయంలో నెపానగర్ పోలీస్టు స్టేషన్‌పై ఈ దాడి జరిగింది. ఆ సమయంలో విధి నిర్వహణలో ఉన్న నలుగురు పోలీసులు గాయపడ్డారని, అనేక పోలీసు వాహనాలు ధ్వంసమయ్యాయని వెల్లడించారు. బందిపోటు దొంగ హేమా మేఘ్‌వాల్, అతని ఇద్దరు అనుచరులను అల్లరిమూక విడిపించుకుపోయిందని బుర్హాన్‌పర్ ఎస్పీ రాహుల్ కుమార్ లోధా తెలిపారు. దాడికి పాల్పడిన సమయంలో పోలీసుస్టేషన్‌లో నలుగురు సిబ్బంది ఉండగా, దాడికి పాల్పడిన వారు 60 మందికిపైగా ఉన్నట్లు వెల్లడించారు.


Date : 08/04/2023 EditionName : ANDHRA PRADESH

ABN ఆంధ్రజ్యోతి

# సోషల్ మీడియాపై పోలీసింగ్ సరికాదు

- సమాచారచట్టంలోని సవరణలు నిరంకుశం
- కొత్తగా చేసిన సవరణలను వెనక్కి తీసుకోవాలి
- ఎడిటర్స్ గిల్డ్ ఆఫ్ ఇండియా డిమాండ్

ముంబై, ఏప్రిల్ 7 : ప్రభుత్వ వ్యతిరేక సమాచారం, పోస్టుల విషయంలో సోషల్‌మీడియాను మరింత కట్టడి విధిస్తూ సమాచార చట్టానికి (ఐటీ) కేంద్ర ప్రభుత్వం చేసిన సవరణను ఎడిటర్స్ గిల్డ్ ఆఫ్ ఇండియా ఒక ప్రకటనలో ఖండించింది. సోషల్‌మీడియా పోస్టులపై పోలీసింగ్‌ను అనుమతించడం సరికాదని పేర్కొంది. సవరణ ద్వారా ఈ చట్టంలో చేర్చిన నిరంకుశ నిబంధనలను వెనక్కి తీసుకోవాలని కేంద్ర ప్రభుత్వాన్ని ఎడిటర్స్ గిల్డ్ కోరింది. ప్రభుత్వాల గురించి వక్రీకరించిన తప్పుడు, కల్పిత సమాచారాన్ని పోస్టు చేయకుండా, షేరింగ్, హోస్టింగ్‌లకు తావు ఇవ్వకుండా సోషల్ మీడియాను నియంత్రిస్తూ గురువారం కేంద్రం కీలక నిర్ణయం తీసుకుంది దీనికోసం సొంతంగా కేంద్రప్రభుత్వం సమాచార తనిఖీ యూనిట్‌ను (క్రాస్‌చెక్) ఏర్పాటుచేసేందుకు వీలు కల్పిస్తూ సమాచార చట్టం -2021కు సవరణలు తెచ్చింది. అయితే, సమాచార పంపిణీని పోలీస్ తరహా తనిఖీలకు గురిచేయడం వాంఛనీయం కాదని ఎడిటర్స్ గిల్డ్ తన ప్రకటనలో అభిప్రాయపడింది. 'సహజ న్యాయ సూత్రాలకు ఇది వ్యతిరేకం.సెన్సార్‌షిప్‌తో సమానమైన చర్య ఇది" అని పేర్కొంది. సవరణ చట్టంలో పొందుపరిచిన 'కల్పిత', 'తప్పుడు' 'వక్రీకరించిన' వంటి పదాలను అధికారులు ఇష్టానుసారం అన్వయించుకుని తమపై పరిధిని మించి అధికారాన్ని ప్రయోగించే ప్రమాదం ఉన్నదని ఇంటర్నెట్ ఫ్రీడమ్ ఫౌండేషన్ (ఐఎఫ్ఎఫ్) అనే డిజిటల్ హక్కుల సంస్థ




ఆందోళన వెలిబుచ్చింది. అయితే, ఈ వాదనను కేంద్ర సమాచార శాఖ సహాయ మంత్రి రాజీవ్ చంద్రశేఖర్ తిరస్కరించారు. సమాచార తనిఖీకి విశ్వసనీయ పద్ధతులనే అనుసరించడం జరుగుతుందని ఆయన స్పష్టం చేశారు.

### సమాచార చట్టానికి చేసిన సవరణలివే..

- ఖాతాదారులు పోస్టు చేసే సమాచారానికి సంబంధించి ఇప్పటివరకు సోషల్‌మీడియాకు లభిస్తున్న చట్టపర రక్షణలను తొలగించారు.
- సమాచార వక్రీకరణపై దాఖలయ్యే కేసుల్లో ఇకపై ఖాతాదారుతో పాటు సోషల్‌మీడియా సంస్థ కూడా విచారణను ఎదుర్కోవాల్సిందే.
- ప్రభుత్వాలకు వ్యతిరేకంగా ఉండే తప్పుడు, కల్పిత, వక్రీకరణకు గురైన పోస్టులను, సమాచారాన్ని కట్టడి చేసే బాధ్యత సోషల్ మీడియా సంస్థలదే. 'ఎలాంటి తప్పుడు పోస్టులను మేం అనుమతించడం లేదు. అటువంటి వాటిని గుర్తించిన వెంటనే తొలగించేస్తున్నాం" అంటూ అవి ధ్రువీకరణను ఇవ్వాల్సి ఉంటుంది.
- సమాచార తనిఖీ కోసం ప్రెస్ బ్యూరో ఆఫ్ ఇన్ఫర్మేషన్ (పీబీఐ) పరిధిలో కొత్తగా ఒక వ్యవస్థ ఏర్పాటవుతుంది. ప్రభుత్వానికి వ్యతిరేకంగా సోషల్ మీడియాలో వచ్చే పోస్టులు, వార్తలను ఈ వ్యవస్థ ఎప్పటికప్పుడు క్రాస్ చెక్ చేస్తుంది. ఆ వార్తలు, పోస్టులతో సంబంధం ఉన్న మంత్రిత్వ శాఖలు లేక ప్రభుత్వ విభాగాలను వాటిపై ఆరా తీస్తుంది. ఒకవేళ ఆ సమాచారం తప్పు అని నిర్ధారణ అయితే సదరు సోషల్ మీడియా సంస్థపై చర్యలకు సిఫారసు చేస్తుంది.

ABN ఆంధ్రజ్యోతి

# మంత్రి తనయుడికి గన్‌మెన్

- అభిమానంతో సీఎం కల్పించారు: చెల్లుబోయిన

రామచంద్రపురం, ఏప్రిల్ 7: మంత్రి చెల్లుబోయిన శ్రీనివాస వేణుగోపాల కృష్ణ తనయుడు చెల్లుబోయిన నరేన్‌కు రాష్ట్ర ప్రభుత్వం వన్ ప్లస్ వన్ గన్‌మెన్ సౌకర్యం కల్పించింది. శుక్రవారం గన్‌మెన్లు విధుల్లో చేరారు. దీనిపై నియోజక వర్గంలో ఆసక్తికర చర్చ నడుస్తోంది. "ముఖ్యమంత్రే నా కుమారుడికి గన్‌మెన్ సౌకర్యం కల్పించారు. మా కుటుంబంపై సీఎంకి ఉన్న అభిమానం అటువంటిది" అని సహచరులు, సన్నిహితులతో మంత్రి వేణు చెబుతున్నట్లు తెలిసింది.


Date: 08/04/2023, Edition: Visakhapatnam, Page: 10
Source : https://epaper.andhrajyothy.com

ABN ఆంధ్రజ్యోతి

Visakhapatnam | Vijayawada | Hyderabad | Mahaboobnagar | Tirupathi |

'అధికారంలోకి రాగానే మద్యం అమ్మకాల ధరలను షాక్ కొట్టే స్థాయిలో పెంచుతాం. తద్వారా మద్యం విక్రయాలు తగ్గిస్తాం. ఆ తర్వాత సంపూర్ణ మద్యపాన నిషేధం చేసి స్టార్ హోటళ్లలో మాత్రమే మద్యం దొరికేలా చేస్తాం!'

ఇది ఎన్నికల ముందు జగన్ ఇచ్చిన హామీ. ఇందులో తనకు నచ్చిన పదాలను మాత్రమే ఏంచుకుని మిగిలింది వదిలేశారు. 'షాక్ కొట్టేలా' ధరలు పెంచారు. 'నిషేధం' తీసేసి 'నియంత్రణ' అన్నారు. ఆ తర్వాత నాలుగుసార్లు ధరలు తగ్గించారు. అమ్మకాలు పెంచారు. ఆదాయమూ పెంచుకున్నారు.




# నిషా హుషార్!

## నాలుగేళ్లలో లక్ష కోట్ల మద్యం విక్రయాలు

'నాలుగేళ్లలో 2 లక్షల కోట్ల రూపాయలను నేరుగా ప్రజలకు అందించాం' అని జగన్ గొప్పగా చెబుతున్నారు. అందులో 80 వేల కోట్లు అచ్చంగా మద్యం ద్వారా వచ్చిన ఆదాయమే! 94 వేల కోట్ల మద్యం విక్రయాల్లో రూ.80,222 కోట్లు ఆదాయం వచ్చింది! ఈ ఏడాది ఆదాయం కూడా కలిపితే అది రూ.1.05 లక్షల కోట్లకు చేరుతుంది. గత ప్రభుత్వ హయాంలో మద్యంపై రూ.69,766 కోట్ల ఆదాయం వచ్చింది. వైసీపీ ప్రభుత్వం మరో రూ.35 వేల కోట్లు అదనంగా రాబడుతోంది. 'అమ్మ ఒడి' వంటి పథకాలను మద్యం ఆదాయంతోనే అమలు చేస్తున్నామని ఏమాత్రం మొహమాటంలేకుండా చెప్పిన ప్రభుత్వమిది!

- మందు బిజినెస్‌లో జగన్ సర్కారు రికార్డు
- 2022-23లో 28,100 కోట్లతో ఆల్‌టైమ్ హై
- గాలిలో కలిసిపోయిన 'సంపూర్ణ నిషేధం'
- తొలి ఏడాది మాత్రమే 'షాక్ కొట్టేలా ధరలు'
- ఆపై నాలుగు విడతల్లో ధరలు తగ్గింపు
- ఆదాయంతోపాటు అమ్మకాల్లోనూ జోరు
- సర్కారుకు ఇప్పటికే 80 వేల కోట్ల ఆదాయం

(అమరావతి - ఆంధ్రజ్యోతి)

'సంపూర్ణ మద్య నిషేధం' అని చెప్పి అధికారంలోకి వచ్చారు. ఇప్పుడు... మద్యంలేనిదే రాష్ట్రానికి మనుగడ లేదనే స్థాయికి తీసుకొచ్చారు. 'అబద్ధాలు చెప్పడం తెలియదు. చెప్పింది చెయ్యడమొక్కటే తెలుసు' అని ఏమాత్రం వెరపులేకుండా చెబుతున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి సర్కారు... మద్యం విక్రయాలను నాలుగేళ్లలో లక్షకోట్ల మార్కుకు చేర్చుతోంది. ఇది రాష్ట్ర చరిత్రలోనే ఏ ప్రభుత్వమూ సాధించని అరుదైన ఘనత! గతంలో ఏ ప్రభుత్వమూ ఊహించలేని స్థాయిలో విక్రయాలు జరిపి

మిగతా 10వ పేజీలో...

ABN ఆంధ్రజ్యోతి

# నిషా హుషార్!

(మొదటి పేజీ తరువాయి)

రాష్ట్రాన్ని 'మద్యాంధ్ర ప్రదేశ్'గా మార్చేశారు. జగన్ అధికారంలోకి వచ్చిన 2019-20 ఆబ్కారీ సంవత్సరం నుంచి నేటి వరకు రూ.94,239 కోట్ల మద్యాన్ని విక్రయించారు. అంటే... సగటున నెలకు రూ.2వేల కోట్లకు పైగా విలువైన మద్యాన్ని జనంతో తాగిస్తున్నారు. మరో మూడు నెలల్లో లక్ష కోట్ల మార్కును దాటేస్తారు.

## అమలు చేయని హామీనే వరం

ఏ రాజకీయ పార్టీ అయినా ఎన్నికల సమయంలో ఇచ్చే హామీలను అమలు చేసేందుకు ప్రయత్నిస్తుంది. 'చెప్పింది చేయ్యడం మాత్రమే తెలుసు' అని చెప్పే జగన్ తీరే వేరు. 'సంపూర్ణ మద్య నిషేధం అమలు చేయకుండా మళ్లీ ఓట్లు అడగను' అని చెప్పి మరీ ఆయన అధికారంలోకి వచ్చారు. ఇప్పుడు ఆ హామీకి తూట్లు పొడిచి... దానినే ప్రధాన ఆదాయ వనరుగా మార్చుకున్నారు. కేవలం (సొంత?) ఆదాయమే లక్ష్యంగా మద్యం పాలసీని ప్రకటించిన జగన్ ప్రభుత్వం మద్యం ధరలపై నిలకడలేని విధానం అవలంబించింది. తొలుత 'షాక్ కొట్టేలా' ధరలు పెంచింది. దానివల్ల కొంత అమ్మకాలు తగ్గినా, ఆదాయం మాత్రం తగ్గలేదు. అదే విధానం కొనసాగించి ఉంటే కచ్చితంగా అమ్మకాలు తగ్గేవి. కానీ... మరింత ఆదాయం పెంచుకోవడంపై దృష్టి సారించింది. ధరలను తగ్గించడం మొదలుపెట్టారు. దానివల్ల అమ్మకాలు పెరిగి, ఆదాయమూ పెరిగింది. అప్పటికీ పక్క రాష్ట్రాల మద్యం రాష్ట్రంలోకి పోటెత్తడం ఆగలేదు. దీంతో, ఆదాయం ఆ రాష్ట్రాలకు ఎందుకు వెళ్లాలి? అంతా మనకే రావాలన్న లక్ష్యంతో ధరలు మరింత తగ్గించారు. అలా అలా నాలుగు విడతల్లో మద్యం ధరలను తగ్గించారు. అమ్మకాలను పెంచుతూ పోయారు.

## లెక్క సరిచేశారు...

'మద్యం అమ్మకాలు తగ్గాయి. ధరలు పెంచడంవల్లే ఆదాయం పెరిగింది' అని తొలుత వైసీపీ నేతలు వాదించారు. నాలుగేళ్లు తిరిగే సరికి అమ్మకాల లెక్క కూడా మొదటికొచ్చింది. ఉదాహరణకు... తెలుగుదేశం ప్రభుత్వంలో 2017-18లో లిక్కర్ 3.6 కోట్ల కేసులు అమ్మారు. అప్పటికే రాష్ట్రంలో ఎన్నికల మూడ్ ఉండటంతో ఆ ఏడాది మద్యం అమ్మకాలు పెరిగాయి. జగన్ అధికారంలోకి వచ్చిన తొలి సంవత్సరం 2019-20లో 3.08 కోట్ల కేసుల మద్యం విక్రయించారు. ఈ ఆర్థిక సంవత్సరంలో తొలి రెండు నెలలు ఎన్నికల కోలాహలం ఉండటంతోపాటు మద్యం పాలసీ పూర్తిస్థాయిలో అమలులోకి రాకపోవడంతో ఈ స్థాయి అమ్మకాలు జరిగాయి. ఆ తర్వాత... భారీగా ధరలు పెంచడంతో 2020-21లో 1.87కోట్ల కేసులకు అమ్మకాలు పడిపోయాయి. ఇది... నిజంగా మద్యపానాన్ని నియంత్రించడమే. కానీ... ఆ నియంత్రణ ఒక్క సంవత్సరానికి మాత్రమే పరిమితమైంది. 2021-22లో మద్యం విక్రయాలు 2.63 కోట్ల కేసులకు చేరాయి. ఇక 2022-23లో అది 3.1కోట్ల కేసులకు వచ్చింది. అంటే ఒక్క ఏడాది అమ్మకాలు తగ్గించి, తర్వాత వరుసగా పెంచుతూ వచ్చారు. ఇక నియంత్రణ ఎక్కడున్నట్లు?

### రెండు ప్రభుత్వాల్లో అమ్మకాలు ఇవీ

| సంవత్సరం | టీడీపీ | వైసీపీ | ఎంత పెరిగింది? |
|---|---|---|---|
| మొదటి సంవత్సరం | 11,569 కోట్లు | 20,927 కోట్లు | 9,358 కోట్లు |
| రెండో సంవత్సరం | 12,655 కోట్లు | 20,189 కోట్లు | 7,534 కోట్లు |
| మూడో సంవత్సరం | 13,641 కోట్లు | 25,023 కోట్లు | 11,382 కోట్లు |
| నాలుగో సంవత్సరం | 17,291 కోట్లు | 28,100 కోట్లు | 10,809 కోట్లు |
| ఐదో సంవత్సరం | 20,128 కోట్లు | 30,000 కోట్లు (అంచనా) | - |
| మొత్తం | 75,284 కోట్లు | 1,24,239 కోట్లు (అంచనా) | - |

### 50 వేల కోట్లు ఎక్కువ!

తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో ఐదేళ్లలో రూ.75,284 కోట్ల మద్యం అమ్మారు. ఆ ప్రభుత్వంలో చివరి ఏడాది అత్యధికంగా రూ.20,128 కోట్ల మద్యం విక్రయాలు జరిగాయి. అది ఎన్నికల సంవత్సరం కావడమే దీనికి కారణం. కానీ, జగన్ ప్రభుత్వంలో తొలి ఏడాది నుంచే రూ.20వేల కోట్ల మార్కు దాటింది. 2022-23లో రికార్డు స్థాయిలో రూ.28,100 కోట్ల విలువైన మద్యం అమ్మకాలు జరిగాయి. 2021-22లో అమ్మిన రూ.25,023 కోట్లతో పోలిస్తే రూ.3వేల కోట్లు అధికం కావడం గమనార్హం. ఇదే ట్రెండ్ కొనసాగి... ఈ ఆర్థిక సంవత్సరంలో రూ.30వేల కోట్ల విక్రయాలు జరిగితే, ఐదేళ్లలో రూ.1.25 లక్షల కోట్ల మద్యాన్ని జనం నోళ్లలో పోసినట్లవుతుంది. అంటే... టీడీపీ ప్రభుత్వంతో పోలిస్తే రూ.50వేల కోట్ల విలువైన మద్యం అదనంగా అమ్మినట్లు. ఇది ఎన్నికల ఏడాది కావడంతో అమ్మకాలు ఇంకా భారీ స్థాయిలో ఉంటాయని అంచనా వేస్తున్నారు.

నాలుగేళ్లలో మద్యం విక్రయాలు, ఆదాయం




### ఇలా మాట మార్చారు

వైసీపీ నవరత్నాలలో సంపూర్ణ మద్యపాన నిషేధం కూడా ఒకటి. అధికారంలోకి వచ్చిన తొలి ఏడాది వరకూ 'నిషేధం' అనే మాటనే వాడారు. రెండేళ్ల తర్వాత 'నిషేధం' స్థానంలో 'నియంత్రణ' చేర్చారు. అధికారిక పుస్తకాలను, నవరత్నాల లోగోనూ మార్చేశారు. 2025 వరకూ బార్ పాలసీకి అనుమతులు ఇచ్చారు. మద్యం ఆదాయం ఆధారంగా రుణాలు సమీకరించారు. క్రమంగా మద్యం అనే మాటను తన ప్రసంగాల్లో రాకుండా సీఎం జాగ్రత్త పడుతున్నారు. ఒకవేళ తప్పక మాట్లాడాల్సి వచ్చినా 'నిషేధం' అనే మాట తాను అసలు అననే లేదు' అన్నట్లుగా నియంత్రణ అంటూ కొత్త పాట పాడుతున్నారు. తనలాగే ప్రజలు కూడా 'నిషేధం' హామీని మర్చిపోవాలన్నదే ఆయన లక్ష్యం కాబోలు!

Date: 08/04/2023, Edition: Visakhapatnam, Page: 10
Source : https://epaper.andhrajyothy.com



ఢిల్లీలో జాతీయ నాయకుల సమక్షంలో బీజేపీలో చేరుతున్న మాజీ సీఎం కిరణ్‌కుమార్ రెడ్డి

# కమలం గూటికి కిరణ్

**కేంద్ర మంత్రి ప్రహ్లాద్ సమక్షంలో బీజేపీలో చేరిక**

న్యూఢిల్లీ, ఏప్రిల్ 7 (ఆంధ్రజ్యోతి): ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ చివరి ముఖ్యమంత్రి నల్లారి కిరణ్‌కుమార్ రెడ్డి బీజేపీలో చేరారు. శుక్రవారం ఢిల్లీలోని బీజేపీ జాతీయ ప్రధాన కార్యాలయంలో కేంద్ర మంత్రి ప్రహ్లాద్ జోషి ఆయనకు పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, రాజ్యసభ ఎంపీ అరుణ్ సింగ్ సభ్యత్వం ఇచ్చారు. ఈ సందర్భంగా కిరణ్ మాట్లాడారు. "కాంగ్రెస్ పార్టీతో మా కుటుంబం ప్రయాణం 1952లో మొదలైంది. పార్టీని వీడుతానని ఎప్పుడూ ఊహించలేదు. కాంగ్రెస్ పార్టీకి ఇది నా రెండో రాజీనామా. రాష్ట్రాన్ని విభజించినప్పుడు ఒకసారి పార్టీకి రాజీనామా చేసి నాలుగేళ్ల విరామం తర్వాత మళ్లీ పార్టీలో చేరాను. కాంగ్రెస్ అధిష్ఠానం తీసుకుంటున్న తప్పుడు నిర్ణయాల వల్లే అన్ని రాష్ట్రాల్లో ఆ పార్టీ క్షీణిస్తోంది. వారు ప్రజలతో కలవరు, నేతల అభిప్రాయాలు తీసుకోరు. అన్ని రాష్ట్రాలలో ఇదే పరిస్థితి ఉంది. ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు మోదీని కొన్ని సమావేశాలలో కలిశాను. అవినీతి నిర్మూలనే లక్ష్యంగా పనిచేస్తున్నారు. దీంతో దేశంలో అవినీతి తగ్గింది. అందుకే మోదీ నాయకత్వంలో పనిచేయాలని నిర్ణయించుకుని పార్టీలో చేరాను. ఎలాంటి బాధ్యత అప్పగించినా బీజేపీ బలోపేతం కోసం కృషిచేస్తాను" అని కిరణ్ అన్నారు.

## బీజేపీలో కిరణ్ కొత్త ఇన్నింగ్స్: జోషి

కేంద్ర మంత్రి ప్రహ్లాద్ జోషి మాట్లాడుతూ.. కిరణ్ కుమార్ రెడ్డి చేరికతో ఏపీలో బీజేపీ మరింత బలోపేతం అవుతుందన్నారు. "ఆయన ఒక మంచి క్రికెటర్. రంజీ వరకు ఆడారు. కాంగ్రెస్‌లో తన ఇన్నింగ్స్ ప్రారంభించారు. అక్కడ ముగించిన తర్వాత ఇప్పుడు బీజేపీలో కొత్త ఇన్నింగ్స్ ద్వారా మంచి స్కోర్, బ్యాటింగ్ చేస్తారని ఆశిస్తున్నా" అని అన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ ఓబీసీ మోర్చా జాతీయ అధ్యక్షుడు, ఎంపీ కె.లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

## నడ్డాతో భేటీ

శుక్రవారం సాయంత్రం బీజేపీ అధ్యక్షుడు జేపీ నడ్డాను ఆయన నివాసంలో కిరణ్ కలుసుకున్నారు. నడ్డా ఆయనకు శాలువాతో సన్మానించి స్వాగతం పలికారు. అరగంట పాటు వారిద్దరు రాష్ట్ర రాజకీయాలపై చర్చించినట్టు తెలిసింది. కర్ణాటకకు చెందిన బీజేపీ నేతలు బీఎల్ సంతోష్, ప్రహ్లాద్ జోషి ద్వారా కిరణ్ బీజేపీలో చేరారని ఆ పార్టీ వర్గాలు తెలిపాయి.

## కాంగ్రెస్‌కు కిరణ్ నమ్మకద్రోహం

**» పార్టీకి ఎలాంటి నష్టం లేదు: రుద్రరాజు**

హైదరాబాద్, ఏప్రిల్ 7 (ఆంధ్రజ్యోతి): మాజీ సీఎం కిరణ్‌కుమార్‌రెడ్డి బీజేపీలో చేరడం వల్ల కాంగ్రెస్ పార్టీకి ఎలాంటి నష్టమూ లేదని ఏపీసీసీ అధ్యక్షుడు గిడుగు రుద్రరాజు అన్నారు. శుక్రవారం మీడియాతో ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ కిరణ్‌కు సీఎం పదవి ఇస్తే, పార్టీ కష్టకాలంలో ఉన్నప్పుడు నమ్మకద్రోహం చేసి వెళ్లాడని విమర్శించారు. రాష్ట్రానికి బీజేపీ ఏం చేసిందని ఆ పార్టీలో చేరారని ప్రశ్నించారు. పునర్విభజన చట్టంలోని హామీలను కేంద్ర ప్రభుత్వం తుంగలోకి తొక్కిందన్నారు. కిరణ్ వల్ల ఏపీలోను, తెలంగాణలోను ఎలాంటి ఉపయోగం లేదన్నారు.

Date: 08/04/2023, Edition: Visakhapatnam, Page: 10
Source : https://epaper.andhrajyothy.com

# గంజాయి అరికట్టలేని జగన్ తప్పుకోవాలి

**» నరసాపురం ఎంపీ రఘురామ**

న్యూఢిల్లీ, ఏప్రిల్7(ఆంధ్రజ్యోతి): "నాకు హోం మంత్రి పదవి కేటాయిస్తే ఆరు నెలల్లో గంజాయి సాగు, సరఫరా అన్నదే లేకుండా చేస్తా. కానీ ముఖ్యమంత్రి నాకు హోం మంత్రి పదవివ్వరు. ఎందుకంటే, గంజాయి వ్యాపారం చేస్తున్నది ఆయన అస్మదీయులే" అని నరసాపురం వైసీపీ ఎంపీ రఘురామ కృష్ణం రాజు అన్నారు. గంజాయిని అరికట్టలేని జగన్ తక్షణమే ముఖ్యమంత్రి పదవి నుంచి తప్పుకోవాలని డిమాండ్ చేశారు. శుక్రవారం ఢిల్లీలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. 'జగనన్నే మా భవిష్యత్తని 7లక్షల మంది ఆయన సైన్యం.. రాష్ట్ర ప్రజలతో పలికిస్తారట. అయితే, జగనన్నే మా విపత్తు అని ప్రజలందరం ముక్తకంఠంతో నినదిద్దామ'ని పిలుపునిచ్చారు. ఉద్యోగులకు జీతాలు, మద్యనిషేధం.. ఇలా ఎందులోనూ న్యాయం చేయని జగనన్న టెలిఫోన్‌లో దొరికితే.. నువ్వు మాకు అక్కర్లేదని చెప్పేద్దామన్నారు.



పేలుడుకు కారణమైన రసాయన డబ్బా ఇదే



సతీష్ (ఫైల్)

# అనంతలో భారీ విస్ఫోటం

**» థిన్నర్‌ను కాలువలో పారబోస్తుండగా ప్రమాదం**

**» పేలుడు తీవ్రతకు వ్యక్తి దుర్మరణం.. తునాతునకలైన శరీర భాగాలు**

అనంతపురం క్రైం, ఏప్రిల్ 7: అనంతపురం ఆర్టీఓ కార్యాలయం సమీపంలో శుక్రవారం మధ్యాహ్నం భారీ రసాయన విస్ఫోటం జరిగింది. ఈ ఘటనలో ఓ వ్యక్తి దుర్మరణం పాలయ్యారు. గార్లదిన్నె మండల లం కోటంక గ్రామానికి చెందిన సతీష్(35) కొన్నేళ్లుగా ఇక్కడి హౌసింగ్ బోర్డులోని కేకే హైట్స్ బిల్డింగ్‌లో వాచ్‌మన్‌గా పనిచేస్తున్నాడు. వీరు ఉంటున్న భవనం యజమాని ఇస్మాయిల్ గతంలో పెయింట్స్ దుకాణం నిర్వహించేవాడు. ఆర్టీఓ కార్యాలయ సమీపంలో ఉన్న తన షెడ్డులో పెయింట్స్‌లోకి అదనంగా కలిపే రసాయనాలను (థిన్నర్) చాన్నాళ్ల నుంచి ప్లాస్టిక్ డబ్బాలలో నిల్వ ఉండిపోయింది. దానిని పారబోయాలని వాచ్‌మన్ సతీష్‌ను పురమాయించాడు. ప్రధాన రహదారి పక్కనే ఉన్న ఆ స్థలంలో ఒక డబ్బాను ఓపెన్ చేసి, అందులో గడ్డకట్టిన థిన్నర్‌ను సతీష్ మురుగునీటి కాలువలోకి పోశాడు. ఆ నీటికి థిన్నర్ తగలగానే పెద్ద విస్ఫోటం చోటుచేసుకుంది. పేలుడు ప్రభావానికి సతీష్ శరీరం తునాతునకలైంది. మృతదేహం సగభాగం మాంసంముద్దగా మారి రోడ్డు అవతలి వైపునకు 60 అడుగుల మేర ఎగిరిపడింది.

Date: 08/04/2023, Edition: Visakhapatnam, Page: 14
Source : https://epaper.andhrajyothy.com

ABN ఆంధ్రజ్యోతి

# నేనేం చేయలేను!

## హామీలపై వారే తేల్చాలి.. ఉద్యమం చేస్తామంటే చేసుకోండి



# మలి దశ ఉద్యమం ఆగదు

# ఏపీజేఏసీలో ముసలం!

ABN ఆంధ్రజ్యోతి

# ఇదేనా స్పందన!

## అపరిష్కృతంగా అర్జీలు

» ఏడాదికాలంలో మొత్తం అందిన వినతులు 17.098

» ఆరు వేలకుపైగా అర్జీలు పెండింగ్

» వీటిల్లో అత్యధికం భూములకు సంబంధించినవే!

» అధికారులు విచారణ జరపడం లేదంటున్న అర్జీదారులు



స్పందనలో అర్జీలు స్వీకరిస్తున్న కలెక్టర్ రవి పట్టన్‌శెట్టి, జేసీ కల్పన కుమారి (ఫైల్ ఫొటో)

(అనకాపల్లి-ఆంధ్రజ్యోతి)

**ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తున్నామని చెబుతున్న ప్రజా సమస్యల పరిష్కార వేదిక 'స్పందన' కార్యక్రమంలో ప్రజలు అందజేసిన అర్జీల్లో మూడో వంతు వినతులు అపరిష్కృతంగా మిగిలిపోతున్నాయి. వీటిల్లో అత్యధికంగా భూములకు సంబంధించినవే వుంటున్నాయి. అనకాపల్లి కేంద్రంగా కొత్త జిల్లా ఏర్పాటైన తరువాత గత ఏడాది కాలంలో నిర్వహించిన స్పందన కార్యక్రమాల్లో ప్రజలు సుమారు 17 వేల అర్జీలు అందజేశారు. కలెక్టరేట్ వర్గాల సమాచారం ప్రకారం వీటిలో ఆరు వేల వరకు అర్జీలు పెండింగ్‌లో వున్నాయి.**

జిల్లాల పునర్విభజనలో భాగంగా గత ఏడాది ఏప్రిల్ 4వ తేదీన అనకాపల్లి కేంద్రంగా కొత్త జిల్లా ఏర్పాటైన విషయం తెలిసిందే. ప్రజా సమస్యల పరిష్కారం కోసం ఉమ్మడి జిల్లాలు ఉన్నప్పటి నుంచే ప్రతి సోమవారం నిర్వహిస్తున్న 'స్పందన' కార్యక్రమాన్ని కొత్త జిల్లాల్లో కూడా యథావిధిగా కొనసాగించాలని ప్రభుత్వం ఆదేశించింది. అప్పటి నుంచి క్రమం తప్పకుండా ప్రతి సోమవారం కలెక్టరేట్‌లో జిల్లాస్థాయి స్పందన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. కలెక్టర్, జాయింట్ కలెక్టర్, జిల్లా రెవెన్యూ అధికారి.. ప్రజల నుంచి అర్జీలు స్వీకరించి, వారి సమస్యలను ఆలకించేవారు. అనంతరం అర్జీలను శాఖల వారీగా విభజించి ఆయా అధికారులకు పంపేవారు. వీటికి సంబంధించిన సమస్యలను వీలైనంత త్వరగా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ఆదేశిస్తూ వస్తున్నారు. ఈ మేరకు ... మిగతా 8వ పేజీలో

Date: 08/04/2023, Edition: ANAKAPALLI(ANAKAPALLI DISTRICT), Page: 5
Source : https://epaper.andhrajyothy.com

ABN ఆంధ్రజ్యోతి

# ఇదేనా 'స్పందన'!

... 5వ పేజీ తరువాయి

గత ఏడాది కాలంలో నిర్వహించిన 'స్పందన' కార్యక్రమాల్లో ప్రజల నుంచి 17,098 అర్జీలు స్వీకరించారు. వీటిలో అత్యధికంగా 7,881 అర్జీలు రెవెన్యూ శాఖకు సంబంధించినవి ఉన్నాయి. భూములు, ఇళ్లు వంటి స్థిరాస్తుల పంపకాల్లో కుటుంబ సభ్యుల మధ్య గొడవలు, జిరాయితీ భూముల మ్యుటేషన్, ప్రభుత్వ/ ప్రైవేటు భూముల కబ్జాలకు సంబంధించి సుమారు ఆరు వేల ఫిర్యాదులు అపరిష్కృతంగా ఉండిపోయాయి. అయితే ఉమ్మడి జిల్లాలో విశాఖ కలెక్టరేట్‌లో నిర్వహించిన స్పందన కార్యక్రమాల్లో అందజేసిన అర్జీలే మళ్లీ అనకాపల్లి కలెక్టరేట్‌లో కూడా అందజేశారని అధికారులు చెబుతున్నారు. వాస్తవానికి ప్రభుత్వ భూముల కబ్జాలపై అందిన అర్జీలను డివిజన్ స్థాయిలో ఆర్డీవోలు, మండల స్థాయిలో తహసీల్దార్లతో సమగ్ర విచారణ జరిపించి పరిష్కరించాల్సిన అధికారులు ఆ దిశగా చర్యలు చేపట్టడం లేదనే విమర్శలు వినిపిస్తున్నాయి. కోర్టు వివాదాలు వుంటే తప్ప, మిగిలిన అర్జీలు/ ఫిర్యాదులను రెవెన్యూ అధికారులు పరిష్కరించవచ్చు. అయినాసరే భూ వివాదాలపై అందిన ఫిర్యాదులపై ఉద్దేశపూర్వకంగానే విచారణ జరపకుండా పెండింగ్‌లో పెడుతున్నారనే ఆరోపణలు వస్తున్నాయి.

కశింకోట మండలం బయ్యవరం రెవెన్యూ పరిధిలో అధికార పార్టీకి చెందిన ఒక నేత అండదండలతో ఒక ప్రైవేటు రియల్ ఎస్టేట్ కంపెనీ అడ్డగోలుగా కొండలు, వాగులు, వంకలను ధ్వంసం చేసి ప్రభుత్వ భూముల్లో పాగా వేసింది. విల్లాలు కట్టేందుకు ఏర్పాట్లు చేస్తోంది. రియల్ ఎస్టేట్ కంపెనీ భూ కబ్జాలపై విపక్ష నేతలు పలుమార్లు అధికారులకు ఫిర్యాదులు చేశారు. ఆందోళనలు సైతం నిర్వహించారు. కానీ ఇంతవరకు విచారణ నివేదికను బహిర్గతం చేయలేదు. ఇంకా అనకాపల్లి, అచ్యుతాపురం, పరవాడ, సబ్బవరం, కశింకోట, నక్కపల్లి మండలాల్లో భూ వివాదాలు, కబ్జాలపై స్పందనలో పెద్దఎత్తున ఫిర్యాదులు అందాయి. వీటిపైనా విచారణ జరపలేదు. ఒకవేళ తహసీల్దార్లు విచారణ జరిపినా.. నివేదికలను బహిర్గతం చేయడంలేదు.

Date: 08/04/2023, Edition: ANAKAPALLI(ANAKAPALLI DISTRICT), Page: 9
Source : https://epaper.andhrajyothy.com

ఆంధ్రజ్యోతి

# "గంజాయి వద్దు బ్రో".. ట్విటర్‌లో టాప్ ట్రెండింగ్




అమరావతి, ఏప్రిల్ 7 (ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలో గంజాయి అక్రమ రవాణా, అమ్మకాలు యథేచ్ఛగా సాగుతున్నాయి. ఇటీవలే తిరుపతి కేంద్రంగా గంజాయి అక్రమ రవాణా చేస్తున్న ముఠా పోలీసులకు చిక్కింది. ఈ నేపథ్యంలో సామాజిక మాధ్యమాల్లో "గంజాయి వద్దు బ్రో.." అంటూ వినూత్న చైతన్య కార్యక్రమం ట్రెండ్ అవుతోంది. ప్రపంచ ఆరోగ్య దినోత్సవం సందర్భంగా శుక్రవారం ఐటీడీపీ, టీడీపీ కార్యకర్తలు "గంజాయి పద్దు బ్రో.." అనే హ్యాష్‌ట్యాగ్‌తో ప్రచారం నిర్వహించారు. ట్విటర్‌లో ఈ హ్యాష్‌ట్యాగ్ శుక్రవారం మధ్యాహ్నానికే ట్రాప్ ట్రెండింగ్ అంశాల్లో ఒకటిగా నిలిచింది. సాయంత్రానికల్లా 28,643 ట్వీట్లతో టాప్-5లోని నిలిచింది.

Date: 08/04/2023, Edition: Visakhapatnam, Page: 10
Source : https://epaper.andhrajyothy.com



శుభోదయం